చదవండి.. చదివించండి..
నేటి శుభోదయ
ప్రతిక్షణం.. ప్రజల కోసం...
నిజమైన వార్తలు... నమ్మకమైన పత్రిక
నిష్పక్ష వార్తలు | నిజాయితీ జర్నలిజం | ప్రజల గొంతుక
వార్తలు, ప్రకటనల కోసం సంప్రదించండి
మా వెబ్‌సైట్ www.netishubhodaya.com | వాట్సాప్ 96965 71571
మీ నమ్మకం.. మా బాధ్యత.. శుభోదయంతో ప్రతి ఉదయం ప్రగతివైపు!

RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

GK MEDIA
Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 172 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | బుధవారం 12 - ఆగష్టు - 2026 | వెల రూ. 5 /-

# డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'

## భారీ పెట్టుబడులే లక్ష్యం

- సదస్సును అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- గతేడాది వచ్చిన పెట్టుబడులు, సాధించిన పురోగతిపై నివేదిక కోరిన సీఎం
- వ్యాపార ప్రముఖులను సదస్సులో సత్కరించేలా ప్రణాళిక
- హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 పనులపైనా సీఎం సమీక్ష
- రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు సమకూర్చుకోవాలని ఆదేశం



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణకు భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా డిసెంబరులో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. సదస్సును అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది సదస్సు ద్వారా వచ్చిన పెట్టుబడులు, సాధించిన పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సదస్సు ద్వారా ప్రపంచస్థాయి పెట్టుబడులను తెలంగాణకు తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వివిధ వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులను సదస్సులో సత్కరించేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సంస్థాగత ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. గత ఏడాది సదస్సు తర్వాత తెలంగాణకు వచ్చిన పెట్టుబడులు, వాటి పురోగతిపై వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని మరిన్ని పెట్టుబడులు సాధించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఇదే సమావేశంలో హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్–2 పనులపైనా సీఎం సమీక్షించారు. పాతబస్తీలో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మార్గంలో రోడ్డు విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మెట్రో పనులకు టెండర్ల ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. పెండింగ్ భూసేకరణను పూర్తి చేసి విస్తరణ ప్రణాళికలను ఖరారు చేయాలని చెప్పారు. హైదరాబాద్ మెట్రోలో పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు సమకూర్చుకోవాలని అధికారులను ఆదేశించారు. పాతబస్తీ మెట్రో మార్గంలో అనుసరించాల్సిన సాంకేతికతపై ఢిల్లీ మెట్రో అధికారులతో సంప్రదించాలని సూచించారు.



# ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం..

## ఆగస్టు 15ను పండుగలా జరుపుకుందాం: మోదీ

- 'హర్ ఘర్ తిరంగా'లో పాల్గొనాలని మోదీ పిలుపు
- ఆగస్టు 15న ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగరేయాలని సూచన
- స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించాలని విజ్ఞప్తి
- 'వికసిత్ భారత్' నిర్మాణానికి ప్రతిజ్ఞ చేయాలని పిలుపు
- ఈ ఏడాది 'వందేమాతరం'కు ప్రత్యేక ప్రాధాన్యం

▸▸2

# రేవంత్ సోదరులకు షెల్ కంపెనీలు.. భారీగా లబ్ధి

## - కేటీఆర్ సంచలన ఆరోపణలు



▸▸2

- సీఎం సోదరులు షెల్ కంపెనీలతో లబ్ధి పొందుతున్నారని కేటీఆర్ ఆరోపణ
- టెసరాక్ కంపెనీకి రూ.200 కోట్ల విలువైన భూమి కేటాయించారని విమర్శ
- కేవలం లక్ష రూపాయల మూలధనంతో కంపెనీ ఏర్పాటు చేశారని వెల్లడి

# తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి.. 73 లక్షల ఓట్లు పోయినట్టే

- తెలంగాణలో 3.38 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్టు ప్రాథమిక అంచనా
- ఇప్పటి వరకు 2.64 కోట్ల ఎస్ఐఆర్ ఫామ్ ల డిజిటలైజేషన్ పూర్తి
- జాడ తెలియని ఓటర్ల సంఖ్య 11.25 లక్షలు



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణ వ్యాప్తంగా ఎంతో ఆసక్తి రేపిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (SIR) ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగిసింది. ఈ భారీ సవరణ ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలో మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రాథమికంగా లెక్క తేల్చారు. సేకరించిన సమాచారంలో ఇప్పటి వరకు దాదాపు 2.64...

▸▸2

### స్వాతంత్ర్య దినోత్సవం ముందు

# ఉగ్ర ముప్పు..

## - సరిహద్దుల్లో హైఅలర్ట్!



- స్వాతంత్ర్య దినోత్సవం లక్ష్యంగా పాక్ ఐఎస్ఐ దాడులకు కుట్ర
- పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేసిన కేంద్రం
- పాక్ సరిహద్దులో బీఎస్ఎఫ్ 'ఆపరేషన్ అలర్ట్' ప్రారంభం
- బంగ్లాదేశ్ సరిహద్దు జిల్లాల్లో 40 కొత్త ఐబీ యూనిట్ల ఏర్పాటుకు నిర్ణయం

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందు దేశంలో ఉగ్రవాద దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. పాకిస్తాన్ ఐఎస్ఐ మద్దతుతో ఉగ్రవాదులు సరిహద్దుల వద్ద లేదా దేశంలోని ఇతర ప్రాంతాల్లో దాడులకు పాల్పడవచ్చన్న సమాచారంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో భద్రతను అత్యంత కట్టుదిట్టం చేస్తూ ....

2

### పంజాగుట్ట శ్మశానవాటికలో కలకలం..

# చిన్నారి మృతదేహం అదృశ్యం

- చార్మినార్ కు చెందిన దంపతులకు ఆరు నెలల క్రితం జన్మించిన కవలలు
- అనారోగ్యంతో మరణించిన ఒక శిశువుకు గత శనివారం అంత్యక్రియలు
- మరుసటి రోజే మరణించిన మరో శిశువు
- అంత్యక్రియలు చేయడానికి వెళ్లగా కనిపించని మొదటి శిశువు మృతదేహం

▸▸2



# ఆగస్టు 18 నుంచి కేబీఆర్ పార్క్ చుట్టూ వన్-వే ట్రాఫిక్

- ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు చర్యలు
- ఇప్పటికే ట్రయల్ రన్ విజయవంతమైందని తెలిపిన పోలీసులు
- ప్రయాణికులు కొత్త మార్గాలను అనుసరించాలని సూచన



▸▸2

# 'కేరళ' ఇకపై 'కేరళం'..

## - బిల్లుకు లోక్‌సభ ఆమోదం



2

- కేరళ పేరును 'కేరళం'గా మార్చే బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- విపక్షాల నిరసనల మధ్య చర్చ లేకుండానే ఆమోదముద్ర
- కేరళ అసెంబ్లీ చేసిన తీర్మానం మేరకు కేంద్రం చర్యలు

# అందుకే రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి కండువా కప్పుకున్నా

## : పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్య

- పెండింగ్ బిల్లులకు ప్రభుత్వం సగం నిధులే ఇచ్చిందని అసంతృప్తి
- అన్నం పెట్టిన వారిని ఎప్పటికీ మర్చిపోలేనని వ్యాఖ్య
- ప్రస్తుతం ముఖ్యమంత్రి, మంత్రులు ఫోన్లు ఎత్తడం లేదని ఆరోపణ



**నేటి శుభోదయ, బిర్కూర్ :** తన నియోజకవర్గ అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరానని, పదవుల కోసమో, డబ్బు కోసమో కాదని బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పెండింగ్ బిల్లులకు సంబంధించి ప్రభుత్వం సగం నిధులే విడుదల చేయడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం బిర్కూర్‌లో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులో జాప్యం కారణంగా కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారని పోచారం తెలిపారు. గత నవంబర్‌లో పార్టీ మారిన ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశంలో ఇదే విషయాన్ని తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని గుర్తుచేశారు. ఆరు నెలల్లోగా బిల్లులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం సగం నిధులే విడుదలయ్యాయని పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మిగతా మొత్తాన్ని మంజూరు చేయలేదని ఆయన ఆరోపించారు.

# ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం..

## ఆగస్టు 15ను పండుగలా జరుపుకుందాం: మోదీ

**మొదటిపేజీ తరువాయి..** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రజలు చురుగ్గా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆగస్టు 15న ప్రతి ఇంటా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించాలని కోరారు. 'హర్ ఘర్ తిరంగా.. ఘర్ ఘర్ తిరంగా.. హర్ మన్ తిరంగా' అంటూ దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ రీల్‌ను షేర్ చేసుకున్న ప్రధాని.. ఆగస్టు 15ను గర్వంగా జరుపుకోవాలని సూచించారు. 'వికసిత్ భారత్' నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. ''ప్రతి ఇంటా హర్ ఘర్ తిరంగాను ఓ వేడుకగా మార్చుకుందాం'' అని పేర్కొన్నారు. ఇటీవల 'ఎక్స్' వేదికగానూ మోదీ 'హర్ ఘర్ తిరంగా'లో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రజలను కోరారు. త్రివర్ణ పతాకం దేశ గర్వానికి ప్రతీక అని తెలిపారు. దేశం కోసం అత్యుత్తమంగా పనిచేయాలనే స్ఫూర్తిని అది అందిస్తుందని పేర్కొన్నారు. ఈ ఏడాది 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని 'వందేమాతరం' 150వ వార్షికోత్సవానికి అంకితం చేస్తున్నట్లు ప్రధాని తెలిపారు. దేశభక్తి, త్రివర్ణం పతాకంపై గర్వం, మాతృభూమిపై ప్రేమను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా ప్రారంభమైన 'హర్ ఘర్ తిరంగా' ద్వారా జాతీయ పతాకంతో ప్రజలకు మరింత వ్యక్తిగత అనుబంధం ఏర్పడేలా ప్రోత్సహిస్తున్నారు.

# రేవంత్ సోదరులకు షెల్ కంపెనీలు.. భారీగా లబ్ధి

## - కేటీఆర్ సంచలన ఆరోపణలు

**మొదటిపేజీ తరువాయి..** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు నామమాత్రపు అర్హతలతో భారీ కంపెనీలను రిజిస్టర్ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెద్ద ఎత్తున లబ్ధి పొందుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి సోదరులు బడా కంపెనీలకు యజమానులుగా మారుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కనీసం ఒక్క ఉద్యోగి కూడా లేని కంపెనీలను చిన్న నివాసాల చిరునామాలతో రిజిస్టర్ చేయించారని పేర్కొన్నారు. అటువంటి ఒక కంపెనీకే దాదాపు రూ. 200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కట్టబెట్టిందని విమర్శించారు. ముఖ్యంగా, అనుముల కొండల్ రెడ్డి తన లింక్డ్‌ఇన్ ప్రొఫైల్‌లో 'టెసరాక్' కంపెనీకి ఛైర్మన్‌గా ఉన్నట్లు పేర్కొన్నారని తెలిపారు. మరో సోదరుడు జగదీశ్ రెడ్డి కాంట్రాక్టులు దక్కించుకుంటుండగా, ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్ట్ కట్టబెట్టారని ఆరోపించారు. ప్రతిపాదిత ఫోర్త్ సిటీ పరిధిలోని భూముల కేటాయింపులపై బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ ఒకరోజు ముందే ఇవే తరహా ఆరోపణలు చేసిన నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కొండల్ రెడ్డి ఛైర్మన్‌గా ఉన్న టెసరాక్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మహేశ్వరం మండలం రావిర్యాలలో సుమారు ఐదు ఎకరాల భూమిని కేవలం రూ. 7 కోట్లకు కేటాయించారని, దాని అసలు మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైగా ఉంటుందని క్రిశాంక్ పేర్కొన్నారు. ఆ కంపెనీకి కేవలం రూ.లక్ష మూలధనం ఉందని, పటాన్‌చెరులోని ఒక చిన్న నివాసం నుంచి కార్యకలాపాలు సాగిస్తోందని ఆరోపించారు. కాగా, క్రిశాంక్ చేసిన ఆరోపణలను మంత్రి డి.శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు.

# తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి..

## - 73 లక్షల ఓట్లు పోయినట్టే

**మొదటిపేజీ తరువాయి..** కోట్ల ఫారాలను డిజిటలైజేషన్ పూర్తి చేయగా, నమోదు ప్రక్రియ 78.30 శాతానికి చేరింది. అయితే ఈ నమోదు సరళిని గమనిస్తే రాబోయే రోజుల్లో రాష్ట్ర ఓటర్ల జాబితా స్వరూపమే మారిపోనుందని స్పష్టమవుతోంది. మరోవైపు, క్షేత్రస్థాయి పరిశీలనలో అధికారులకు సవాలుగా మారిన అనేక అంశాలు వెలుగుచూశాయి. మొత్తం 73.39 లక్షల ఎన్యూమరేషన్ ఫారాలను (21.70 శాతం) వివిధ కారణాల వల్ల సేకరించలేకపోయినట్లు అధికారులు 'అన్‌కలెక్టబుల్'గా వర్గీకరించారు. ఇందులో అత్యధికంగా 45.18 లక్షల మంది ఓటర్లు తమ నివాస ప్రాంతాల నుంచి శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు గుర్తించగా, 9.22 లక్షల మంది ఓటర్లు మరణించినట్లు నమోదైంది. మరో 11.25 లక్షల మంది అసలు జాడ తేలక అడ్రస్ దొరకని స్థితిలో ఉండగా, 6.70 లక్షల మందికిపైగా ఇప్పటికే వేర్వేరు ప్రాంతాల్లో ఓటర్లుగా నమోదై ఉన్నట్లు అధికారులు తేల్చారు. ఈ భారీ వ్యత్యాసాలు, వలసల గణాంకాల నేపథ్యంలో తుది ఓటర్ల జాబితా ప్రక్షాళనలో ఊహించని పెద్ద మార్పులు చోటుచేసుకోనున్నాయి.

# 'కేరళ' ఇకపై 'కేరళం'..

## - బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**మొదటిపేజీ తరువాయి..** కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ ప్రతిపాదించిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. మంగళవారం విపక్ష సభ్యుల నినాదాలు, నిరసనల మధ్య ఎటువంటి చర్చ లేకుండానే ఈ బిల్లును సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఫలితంగా రాష్ట్రం పేరు మార్పు ప్రక్రియలో మరో కీలక ఘట్టం పూర్తయింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలో లేకపోవడంతో, ఆయన తరఫున హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ 'కేరళ (పేరు మార్పు) బిల్లు, 2026'ను ప్రవేశపెట్టారు. ఢిల్లీలో నిరసనకారులపై పోలీసుల చర్యలతో పాటు ఇతర కీలక అంశాలపై అమిత్ షా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ఈ గందరగోళ పరిస్థితుల నడుమనే బిల్లుకు సభ ఆమోదం ముద్రవేసింది. మలయాళంలో తమ రాష్ట్రాన్ని 'కేరళం' అని పిలుస్తారని, అధికారికంగా కూడా అదే పేరును ఖరారు చేయాలని కేరళ శాసనసభ 2024 జూన్‌లో తీర్మానం చేసింది. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన అనంతరం, రాష్ట్రపతి ఈ ముసాయిదా బిల్లును రాష్ట్ర అసెంబ్లీకి పంపారు. 2026 జులైలో అసెంబ్లీ దీనికి ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ఈ బిల్లు ఆమోదంతో రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో సవరణలు జరగనున్నాయి.

# స్వాతంత్ర్య దినోత్సవం ముందు ఉగ్ర ముప్పు..

## - సరిహద్దుల్లో హైఅలర్ట్!

**మొదటిపేజీ తరువాయి..** కీలక చర్యలు చేపట్టింది. ఆగస్టు 15న ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్ వంటి ప్రాంతాల్లో భద్రతా బలగాల దృష్టి వేడుకలపై కేంద్రీకృతమై ఉంటుందని, ఇదే అదనుగా దాడులకు పాల్పడాలని ఐఎస్ఐ భావిస్తున్నట్లు 'ఇంటెలిజెన్స్ బ్యూరో' (ఐబీ) అధికారి ఒకరు తెలిపారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే), బలూచిస్థాన్‌లో నెలకొన్న అంతర్గత సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఐఎస్ఐ ఈ కుట్రలకు పాల్పడుతున్నట్లు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. జమ్మూ కాశ్మీర్‌లోకి ఉగ్రవాదులను చొరబడేలా చేయడం, బంగ్లాదేశ్ సరిహద్దుల ద్వారా పంపడం వంటి ప్రయత్నాలు జరగవచ్చని హెచ్చరికలు జారీ అయ్యాయి. అంతేకాకుండా, భద్రత తక్కువగా ఉండే టైర్-2 నగరాలను లక్ష్యంగా చేసుకునే ప్రమాదం కూడా ఉంది. కొన్నిసార్లు భద్రతా ఏజెన్సీల దృష్టిని పక్కదారి పట్టించేందుకు ఢిల్లీ లేదా కశ్మీర్‌లో దాడులంటూ తప్పుడు సమాచారం సృష్టించి, మరోచోట దాడికి దిగే వ్యూహం కూడా ఐఎస్ఐ అనుసరించవచ్చని ఓ అధికారి వివరించారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఉన్న పశ్చిమ సరిహద్దులో సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) 'ఆపరేషన్ అలర్ట్'ను ప్రారంభించింది. ఆగస్టు 10 నుంచి 17 వరకు కొనసాగే ఈ ఆపరేషన్‌లో భాగంగా బీఎస్ఎఫ్ సీనియర్ అధికారులు పర్యవేక్షిస్తూ, నిఘా మరియు పెట్రోలింగ్‌ను గణనీయంగా పెంచారు. మరోవైపు, బంగ్లాదేశ్ సరిహద్దులో భద్రతను పటిష్ఠం చేసేందుకు పశ్చిమ బెంగాల్‌లోని సరిహద్దు జిల్లాల్లో సుమారు 40 'సబ్సిడరీ ఇంటెలిజెన్స్ బ్యూరో' (ఎస్ఐబీ) యూనిట్లను ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ సరిహద్దు అత్యంత సున్నితమైనది కావడంతో శాశ్వత నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి చొరబాట్లు, స్మగ్లింగ్ వంటి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు అడ్డుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

## పంజాగుట్ట శ్మశానవాటికలో కలకలం..

# చిన్నారి మృతదేహం అదృశ్యం

**మొదటిపేజీ తరువాయి..** పురిట్లోనే కవల పిల్లలను కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్న దంపతులకు శ్మశానవాటికలో ఊహించని షాక్ తగిలింది. ఖననం చేసిన ఒక పసిపాప మృతదేహం మాయమైన ఘటన హైదరాబాద్‌లోని పంజాగుట్ట శ్మశానవాటికలో తీవ్ర కలకలం రేపింది. చార్మినార్ ఘాన్సీ బజార్‌కు చెందిన దంపతులకు ఆరు నెలల క్రితం నెలలు నిండకుండానే కవల పిల్లలు జన్మించారు. తీవ్ర అనారోగ్యంతో బంజారాహిల్స్‌లోని కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఒక శిశువు మరణించగా, కుటుంబసభ్యులు పంజాగుట్ట శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించి ఖననం చేశారు. తీరా మరుసటి రోజే (ఆదివారం) రెండో శిశువు కూడా కన్నుమూయడంతో, ఆ మృతదేహాన్ని కూడా పూడ్చిపెట్టేందుకు అదే శ్మశానవాటికకు వెళ్లిన తల్లిదండ్రులకు దిగ్భ్రాంతి కలిగించే దృశ్యం ఎదురైంది. క్రితం రోజే తవ్విన గొయ్యి తెరిచి ఉండటం, లోపల ఉన్న మొదటి శిశువు మృతదేహం కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. మృతదేహం ఏమైందని అక్కడ పనిచేసే శ్మశానవాటిక సిబ్బందిని ప్రశ్నించగా వారి నుంచి ఎలాంటి సరైన సమాధానం రాకపోవడంతో, బాధితులు వెంటనే బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. అందులో భాగంగా శ్మశానవాటిక కాటికాపరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. అసలు ఆ మృతదేహాన్ని కుక్కలు ఏమైనా లాక్కెళ్లాయా లేదా ఏదైనా దురాగతానికి ఒడిగట్టారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు.

# ఆగస్టు 18 నుంచి కేబీఆర్ పార్క్ చుట్టూ వన్-వే ట్రాఫిక్

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్‌లోని కాసు బ్రహ్మానంద రెడ్డి (కేబీఆర్) నేషనల్ పార్కు పరిసరాల్లో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆగస్టు 18వ తేదీ నుంచి పార్కు చుట్టూ వన్-వే ట్రాఫిక్ విధానాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. హెచ్-సిటీ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణ పనుల దృష్ట్యా ఈ మార్పులు చేస్తున్నట్లు వెల్లడించారు. నిర్మాణ పనుల కారణంగా రహదారి వెడల్పు తగ్గడంతో పాటు వాహనాల రద్దీ గణనీయంగా పెరిగిందని పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ వివరించారు. దీనివల్ల ఉభయ దిశల్లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, అందుకే వన్-వే విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ విధానాన్ని పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకురావడానికి ముందు నిర్వహించిన పైలట్ ట్రయల్స్ ద్వారా ప్రణాళికను మరింత మెరుగుపరిచినట్లు ఆయన పేర్కొన్నారు. నూతన విధానం అమలు కోసం పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రధాన కూడళ్లలో లేన్ మార్కింగ్, లేన్ ఛేంజర్లు, దిశను సూచించే సైన్ బోర్డులను ఏర్పాటు చేశారు. వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు 24 గంటల పాటు ట్రాఫిక్ సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. అలాగే, నావిగేషన్ యాప్‌లను సైతం అప్‌డేట్ చేశారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, సీసీటీవీ నెట్‌వర్క్, డ్రోన్ల ద్వారా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ మార్పులు చేస్తామని వెల్లడించారు. నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు ఈ వన్-వే విధానం అమలులో ఉంటుందని పోలీసులు స్పష్టం చేశారు. వాహనదారులు తమ ప్రయాణాలను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని, నిర్దేశించిన మార్గాల్లోనే ప్రయాణించాలని కోరారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వ్యతిరేక దిశలో వాహనాలు నడపవద్దని వారు సూచించారు.

# భారత్‌లో అరుణాచల్ అంతర్భాగం.. మార్చడం ఎవరితరం కాదు : కేంద్రం

- ఈ వాస్తవాన్ని ఎవరూ మార్చలేరన్న విదేశాంగ శాఖ
- 27 ప్రాంతాలకు భారత పేర్లపై చైనా అభ్యంతరం
- సరిహద్దులో శాంతి అత్యంత కీలకమన్న భారత్
- ఆగస్టు 6న ఎల్ఏసీ పరిస్థితిపై చర్చలు
- దౌత్య, సైనిక మార్గాలు కొనసాగించేందుకు అంగీకారం




**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమని విదేశాంగ శాఖ మరోసారి స్పష్టం చేసింది. అది ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే ఉంటుందని పేర్కొంది. ఈ వాస్తవాన్ని మార్చడం ఎవరితరం కాదని తేల్చిచెప్పింది. అరుణాచల్‌లో 27 ప్రాంతాలకు భారత పేర్లను అధికారికంగా గుర్తించడంపై చైనా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో భారత్ ఈ మేరకు స్పందించింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో విడదీయలేని, అంతర్భాగమని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎలాంటి సందేహాలకు తావులేదన్నారు. భారత నిర్ణయాన్ని 'చెల్లదు' అంటూ చైనా చేసిన ప్రకటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ఈ వాస్తవాన్ని ఎవరూ మార్చలేరని స్పష్టం చేశారు. భారత్-చైనా సంబంధాల్లో సరిహద్దు అంశాలు అత్యంత కీలకమైనవని జైస్వాల్ తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతత కొనసాగడం రెండు దేశాల విస్తృత సంబంధాలకు ఎంతో ముఖ్యమన్నారు. సరిహద్దు పరిస్థితులు ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం చూపుతాయని స్పష్టం చేశారు. ఆగస్టు 6న జరిగిన భారత్-చైనా సరిహద్దు వ్యవహారాల సంప్రదింపులు, సమన్వయ యంత్రాంగం 36వ సమావేశంలో వాస్తవాధీన రేఖ వెంట పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతత కొనసాగించాల్సిన అవసరాన్ని భారత్ మరోసారి నొక్కి చెప్పిందన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఇప్పటికే ఉన్న దౌత్య, సైనిక మార్గాలను కొనసాగించాలని రెండు దేశాలు అంగీకరించినట్లు జైస్వాల్ తెలిపారు. డబ్ల్యూఎంసీసీ సమావేశాలు, స్థానిక కమాండర్ స్థాయి చర్చలు సహా ఇతర అంగీకరించిన మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి



**ఖమ్మం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** మంగళవారం నిజామాబాద్ నగరపాలక సంస్థలో పని చేస్తున్న పర్మినెంట్ ఎన్ఎంఆర్ ఔట్సోర్సింగ్ కార్మికుల అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని నగరపాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి,ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై.ఓమ య్య లు మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ లో గత మూడు సంవత్సరాలుగా కార్మికులకు ఇవ్వాల్సిన బట్టలు చెప్పులు సభ్యు లకు ఇవ్వటం లేదని,పనిముట్లు ఇవ్వకుండా వర్షాకాలం రైన్ కోట్లు ఇవ్వకుండా కార్మికులు ఏ రకంగా పనిచేస్తారని ప్రశ్నిస్తున్నామన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికులందరికీ ఒకటో తేదీ వేతనాలు చెల్లిస్తున్నామని చెప్తున్నారని నిజామాబాద్ కార్పొరేషన్ లో మాత్రం 10వ తేదీ వరకు వేతనాలు రావడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్సిని ప్రకటించి పర్మినెంట్ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తుంటే ఈ ప్రభుత్వం కార్మికుల వేతనాలు 2800 /– రూపాయలు తగ్గిస్తూ జీవో ఇవ్వటం సిగ్గుచేటని తగ్గించిన వేతనాల్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడటానికి పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికుల పట్ల మానవత్వం కూడా లేకుండా వ్యవహరిస్తున్న కార్మికులకు వేధింపులకు గురిజేస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనారోగ్యాల పాలైన కార్మికుల పట్ల మానవతాధిపదంతో వారి కుటుంబ సభ్యులకు పనిచేసుకునే అవకాశం కల్పించాలని,చనిపోయిన,రిటైర్ అయిన ఔట్సోర్సింగ్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశము కల్పించాలని,పర్మినెంట్ కార్మికులకు సరెండర్ లీవ్ డిఏ బకాయి డబ్బులు చెల్లించాలని,కార్మికుల కనీస వేతనం 26 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ సంఘీభావని తెలియజేశారు.పై సమస్యలు పరిష్కరించని ఎడల సమ్మె కైనా మున్సిపల్ కార్మికులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కే.నర్సయ్య,ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి ఎండి.ఫిరోజ్,బి.నవీన్ కుమార్,గణేష్,బాలాజీ,సుజాత,రాజశేఖర్,కిషోర్,చిన్నూబాయ్,బొడ్డెమ్మ,బి.మల్లేష్,నవీన్,గంగాధర్ వందల మంది కార్మికులు పాల్గొన్నారు.

# స్క్రాప్ మిషనరీ, పాత స్క్రాప్ విక్రయానికి ఉత్సాహవంతులు కొనుగోలు చేయొచ్చు

**- ఐటీడీఏ పీవో బి. రాహుల్**



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** ఐటీడీఏ భద్రాచలం ఆధీనం లోని విస్తా కాంప్లెక్స్‌లో పాడైపోయిన స్క్రాప్ మిషనరీ, స్క్రాప్ విక్రయానికి అందుబాటులో ఉన్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా పడమర మెట్ల వద్ద ఉన్న విస్తా కాంప్లెక్స్‌లో ఐటీడీఏకు చెందిన 13 దుకాణాలు ఉన్నాయని తెలిపారు. ఇందులో షాప్ నంబర్ 9లో రంగురాళ్లకు సంబంధించిన సుమారు 2.50 టన్నుల పాడైపోయిన స్క్రాప్ మిషనరీ, షాప్ నంబర్ 30లో సుమారు 1.50 టన్నుల పాడైపోయిన స్క్రాప్ ఉందని పేర్కొన్నారు. మొత్తం సుమారు 4 టన్నుల స్క్రాప్ విక్రయానికి ఉందన్నారు.ఆసక్తి ఉన్న వారు ఈ నెల 14వ తేదీ సాయంత్రం 4 గంటలకు విస్తా కాంప్లెక్స్‌లో హాజరై స్క్రాప్‌ను పరిశీలించి కొనుగోలు చేసుకోవాలని పీవో రాహుల్ కోరారు.మరిన్ని వివరాల కోసం శ్రీ చలపతి – 94415 07135 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# క్రీడా ప్రతిభతో పాటు విద్యలోనూ రాణించాలి

**- విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి - కలెక్టర్ అంకిత్**





**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** విద్యార్థులు క్రీడా ప్రతిభతో పాటు విద్యలోనూ ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, గ్రామీణ ప్రజలకు పల్లె దవాఖానల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పాల్వంచ మండలంలోని కిన్నెరసాని, యానం బైలు, రాజాపురం ప్రాంతాల్లోని కిన్నెరసాని గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాల, యానం బైలు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, పల్లె దవాఖాన, రాజాపురం అంగన్వాడీ కేంద్రాలను మంగళవారం కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్య, క్రీడా శిక్షణ, వసతి, భోజనం, వైద్య సేవలు, పౌష్టికాహారం, పారిశుద్ధ్య సదుపాయాలను పరిశీలించారు.

**క్రీడలకు సమాన ప్రాధాన్యత**

కిన్నెరసాని గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాలలో తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాల, లైబ్రరీ, క్రీడా ప్రదేశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వసతి, తాగునీరు, మరుగుదొడ్లు, భోజనం, విద్యా సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఏయే క్రీడల్లో శిక్షణ పొందుతున్నారో, పోటీల్లో పాల్గొంటున్నారో, క్రీడా సామగ్రి అందుబాటులో ఉందో అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను గుర్తించి మెరుగైన శిక్షణ అందించాలని సూచించారు. విద్య, క్రీడలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు కృషి చేయాలని అన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా విద్యార్థులకు అవసరమైన శిక్షణ, ప్రోత్సాహం కల్పించాలని ఆదేశించారు.

**మెనూ అమలులో నిర్లక్ష్యంపై అసంతృప్తి**

యానం బైలు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. భోజనం నాణ్యత, రుచి, మెనూ అమలుపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, రుచికరమైన, పౌష్టికాహారం అందించాలని, మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

**పల్లె దవాఖానలో మందుల నిల్వల పరిశీలన**

యానం బైలు పల్లె దవాఖానను తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ అందుతున్న ప్రాథమిక వైద్య సేవలు, రక్త పరీక్షలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. మందుల నిల్వలు, పంపిణీ, గడువు తేదీలను తనిఖీ చేశారు. గడువు ముగిసిన మందులు వినియోగంలోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.రోగుల వివరాలు, వైద్య సేవలు, రక్త నమూనాలు, మందుల నిల్వలు, పంపిణీ వివరాలను రిజిస్టర్లలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు వ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలని సూచించారు.

**అంగన్వాడీలో పౌష్టికాహారంపై ఆరా**

రాజాపురం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, హాజరు, రోజువారీ మెనూ, గుడ్ల పంపిణీ తదితర వివరాలను అంగన్వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు.ఆహార నాణ్యత, తయారీ విధానం, పరిశుభ్రతను పరిశీలించి చిన్నారులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గుడ్లు, ఇతర పౌష్టికాహార పదార్థాల నిల్వలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణాన్ని కొనసాగించాలని ఆదేశించారు.

**క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ**

ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పాఠశాలలు, క్రీడా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, పల్లె దవాఖానల్లో ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. విద్య, భోజనం, పౌష్టికాహారం, వైద్యం, మందులు, వసతి వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.అధికారులు తమ పరిధిలోని సంస్థలను తరచూ సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని, లోపాలు గుర్తించిన వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విద్యార్థులు, చిన్నారులు, గ్రామీణ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. ఈ తనిఖీల్లో తహసీల్దార్లు ధారా ప్రసాద్, ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోతునూరులో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు**



**నిజామాబాద్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పోతునూరు గ్రామంలో మంగళవారం జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బూత్ అధ్యక్షులు అట్టి మల్ల రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్ హాజరయ్యారు. కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చౌట్పల్లి ప్రభాకర్, మండల నాయకులు తలకట్ల పెద్ద గంగారెడ్డి, తలకట్ల సాగర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే పోతునూరు బీజేపీ గ్రామ శాఖ సభ్యులు తిరుపతి చారి, ఎం. కిషన్, కె. నిఖిల్, ఏ. రవి, ఏ. రాజేందర్, జి. సూర్యకాంత్, జి. గణేష్, ఎం. చింటూ గంగాధర్, బి. నాగేష్, బి. దిలీప్, బి. ప్రణీత్, కె. నవీన్, ఏ. భూమయ్య, బి. వినయ్, ఏ. భోజన్న తదితరులు పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు, కార్యకర్తలు దేశ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# డీపీఓకు పీసా మొబిలైజర్ల వినతి



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి అనూషను పీసా మొబిలైజర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.గత ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని వారు కోరారు. కొన్నేళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్నామని, తమకు కనీసం నెలకు రూ.18 వేల వేతనం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని డీపీఓను కోరారు.కార్యక్రమంలో పీసా మొబిలైజర్లు ఇస్లావత్ లాలు, వజ్జా రమణ, వీణ, రావు, పుల్లారావు, రమేష్, సబిత, ఈసం పద్మ, పార్వతి, సీహెచ్ వెంకటేశ్వర్లు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# 22-ఏ సమస్యకు పరిష్కారం

## - వేలాది కుటుంబాలకు ఊరట



**నేరెడ్ మెట్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** వక్ఫ్ భూముల రికార్డుల్లో జరిగిన పొరపాట్ల కారణంగా ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న మల్కాజ్‌గిరి ప్రజలకు త్వరలో పూర్తిస్థాయి ఊరట లభించనుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. కొన్ని సర్వే నంబర్లను పొరపాటున 22-ఏ నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చిన అంశంపై తెలంగాణ వక్ఫ్ బోర్డు స్పందించి, గెజిట్ సవరణకు చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు.''మల్కాజ్‌గిరి నియోజకవర్గ ప్రజల ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు మొదటి నుంచీ ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాను. అందుబాటులో ఉన్న ఆధార పత్రాలు, అధికారిక రికార్డులను సమర్పించి వాస్తవ పరిస్థితిని వివరించాను. మల్లాపూర్ గ్రామానికి చెందిన సర్వే నంబర్లు మల్కాజ్‌గిరి గ్రామానికి చెందినవిగా నమోదైన విషయం వక్ఫ్ బోర్డు పరిశీలనలో స్పష్టమైంది'' అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సర్వే నంబర్లు 3, 103, 104, 105, 145, 146, 147, 148 నుంచి 154 వరకు మల్లాపూర్‌కు చెందినవిగా బోర్డు గుర్తించిందని తెలిపారు. గెజిట్ నోటిఫికేషన్లలో ఉన్న వ్యత్యాసాలను పరిశీలించి, అవసరమైన సవరణలు చేసి అధికారికంగా ప్రచురించేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.''ఆస్తుల రిజిస్ట్రేషన్లు, క్రయవిక్రయాల విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపడమే నా లక్ష్యం. ప్రజల ఆస్తుల విషయంలో ఎలాంటి అన్యాయం జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాను. ఈ సమస్య పరిష్కారమయ్యే వరకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షిస్తాను'' అని రాజశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు.22-ఏ నిషేధిత జాబితా కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేలాది మంది ఆస్తి యజమానులకు ఈ పరిణామం గణనీయమైన ఊరటనిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు

# పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వ అండ

## : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి




**నేరెడ్ మెట్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహానికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకం ద్వారా అండగా నిలుస్తోందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆడబిడ్డల వివాహం తల్లిదండ్రులకు భారంగా మారకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని పేర్కొన్నారు.మల్కాజిగిరి తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ సుజాతతో కలిసి 21 మంది లబ్దిదారులకు రూ.21,02,436 విలువైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కల్యాణలక్ష్మి పథకం ద్వారా ఆడపిల్లల వివాహ సమయంలో కుటుంబానికి ఆర్థిక సహాయం అందడంతో వివాహ ఖర్చుల భారం కొంతమేర తగ్గుతోందన్నారు. అర్హత ఉన్న కుటుంబాలు పథకానికి దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ సహాయాన్ని పొందాలని కోరారు. సంక్షేమ పథకాల అమలులో అధికారులు పారదర్శకతతో వ్యవహరించాలని సూచించారు.కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# బొజ్జమ్మ కు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు!

- 5వ రోజు బొజ్జమ్మ భూమి కోసం దీక్ష
- భూమి కోల్పోయిన బొజ్జమ్మ పెద్ద ఎత్తున వెల్జాల్ గ్రామస్తుల మద్దతు



**తలకొండపల్లి, ఆగస్టు 11, నేటి శుభోదయ :** అక్రమంగా భూమి పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ ప్రజలు ఆదివారం పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు.బాధితురాలి ఆవేదన:గ్రామానికి చెందిన ఆయిల్ బొజ్జమ్మ (భర్త వెంకటయ్య) తమ వారసుల భవిష్యత్తు కోసం ఎలాంటి స్వార్థం లేకుండా షేక్ గౌడ్, రవి గౌడ్‌లకు సాగు నిమిత్తం పొలాన్ని అప్పగించారు.అయితే, కొందరు వ్యక్తులు అక్రమ మార్గాల్లో ఈ భూమిని తమ పేరిట పట్టా చేయించుకున్నారని ఆమె ఆరోపించారు.ప్రస్తుతం ఈ భూమి అసలు బాధితుల పేరిట లేకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నామని, తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని తమ భూమిని తమకు ఇప్పించాలని, బాధితుల పేరిట పట్టా నమోదు చేయాలని ఆమె కన్నీటిపర్యంతమయ్యారు.గ్రామస్తుల అండ – నేతల డిమాండ్:భూ బాధితురాలు బొజ్జమ్మకు వెల్జాల్ గ్రామ ప్రజలు, యువకులు, పెద్దలు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు సభ్యుడు గోదా శ్రీరామ్ మాట్లాడుతూ..అక్రమంగా పట్టా చేసిన భూమిని వెంటనే రద్దు చేసి, బాధితుల పేరిట నమోదు చేయాలని డిమాండ్ చేశారు.న్యాయం జరిగే వరకు వెనకడుగు వేసేది లేదని, నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో గ్రామంలో ఎవరికి ఇలాంటి అన్యాయం జరిగినా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ ప్రజలంతా న్యాయం వైపు నిలబడి బాధితులకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఉన్నతాధికారులు విచారణ జరపాలి:ఈ భూ వ్యవహారంపై రెవెన్యూ (ఎమ్మార్వో), పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ జరపాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు."న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు" అంటూ గ్రామ ప్రజలు ముక్తకంఠంతో నినదించారు. ఈ కార్యక్రమంలో వెల్జాల్ గ్రామస్తులు వెల్జాల్ గ్రామ మాజీ సర్పంచ్ బాల కిష్టయ్య, గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్,,కృష్ణయ్య గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుల్తాన్ టిఆర్ఎస్ రాష్ట్ర రక్షణ సేన తలకొండపల్లి మండల అధ్యక్షుడు వద్దే సాయి,బాలయ్య,అయిల్ రవి, బొమ్మ శంకరయ్య,లచ్చయ్య గౌడ్,శేఖర్ రెడ్డి,చీపిరి వెంకటయ్య,అంజి రెడ్డి,రవీందర్ గౌడ్,యుగంధర్ గౌడ్,అభిలాష్ గౌడ్,రమేష్,,ప్రసాద్ గౌడ్,గణేష్,రాజేష్,సందీప్,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ..

- ప్రతి నెల ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం
- ఐటీడీఏ పీవో బి.రాహుల్...



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐటీడీఏ పీవో బి.రాహుల్ సూచించారు. తల్లిదండ్రుల తర్వాత గురువులనే తల్లిదండ్రులుగా భావించే గిరిజన బాలబాలికలకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన అందించాలని కోరారు. జీపీఎస్ పాఠశాలల్లో చదివే విద్యార్థులను చిన్ననాటి నుంచే పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు.భద్రాచలంలోని బీఈడీ కళాశాలలో జీపీఎస్, ఏపీఎస్, ఏహెచ్‌ఎస్ పాఠశాలల ఉపాధ్యాయులకు 'ఉద్దీపకం వర్క్‌బుక్–3'పై రెండు రోజుల శిక్షణను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతేడాది ప్రవేశపెట్టిన ఉద్దీపకం వర్క్‌బుక్–1, 2లతో విద్యార్థుల ప్రాథమిక నైపుణ్యాలు, చదువు సామర్థ్యం మెరుగుపడ్డాయని తెలిపారు. తాజాగా రూపొందించిన వర్క్‌బుక్–3లో తెలుగు, ఇంగ్లిష్, గణితంతో పాటు సాధారణ విజ్ఞానం, కంప్యూటర్ పరిజ్ఞానం, చంద్రయాన్, రోబోటిక్స్, భారతీయ సంస్కృతి, వ్యవసాయం తదితర అంశాలను చేర్చినట్లు చెప్పారు.జిల్లాకు చెందిన ప్రముఖుల జీవిత చరిత్రలను కూడా విద్యార్థులకు పరిచయం చేసేలా పాఠ్యాంశాలను రూపొందించామని తెలిపారు. ప్రతి అధ్యాయానికి ఓఎంఆర్ షీట్ అందించామని, విద్యార్థులతో వాటిని స్వయంగా పూర్తి చేయించాలని సూచించారు. పరీక్షల సమయంలో ఉపాధ్యాయులు ఎలాంటి సహకారం అందించరాదని స్పష్టం చేశారు. విద్యార్థులందరూ గురుకుల పోటీ పరీక్షల్లో పాల్గొని సీట్లు సాధించేలా వారి నైపుణ్యాలు, మేధాశక్తిని పెంపొందించాలని అన్నారు.ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానంజీపీఎస్ పాఠశాలల్లో విద్యార్థులకు ఉత్తమ బోధన అందించే ఉపాధ్యాయుల్లో ప్రతి నెల ఇద్దరిని ఎంపిక చేసి సన్మానిస్తామని పీవో తెలిపారు. ఉద్దీపకం వర్క్‌బుక్–3పై గేయం రచించిన మణుగూరు మండలం ఇప్పల సింగారం జీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు రాఘవేంద్రను అభినందించి సన్మానించారు.కార్యక్రమంలో ఖమ్మం డీడీ ట్రైబల్ వెల్ఫేర్ ఫిరంగి, భద్రాచలం డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ భవాని, ఏసీఎంఓ రమేష్, ఏటీడీవోలు చంద్రమోహన్, రాధమ్మ, జేసీడీవో అలివేలుమంగతాయారు, ఉపాధ్యాయులు, పీఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# మధుసూదన్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం

## - ఎమ్మెల్యే మల్లారెడ్డి

**శామీర్ పేట (ముడుచింతలపల్లి), ఆగస్టు 10, నేటి శుభోదయ :** ప్రజా సేవకు అంకితమై గ్రామాభివృద్ధికి కృషి చేసిన మాజీ సర్పంచ్ కామిడి మధుసూదన్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని మేడ్చల్ నియోజకవర్గ శాసన సభ్యుడు, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ముడుచింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ సర్పంచ్ కీ.శే. కామిడి మధుసూదన్‌రెడ్డి విగ్రహాన్ని మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి కుటుంబసభ్యులు, అభిమానులు, స్థానిక ప్రజలు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.అంతకుముందు నిర్వహించిన కామిడి మధుసూదన్‌రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను మల్లారెడ్డి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని టోర్నమెంట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, పట్టుదలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. మధుసూదన్‌రెడ్డి ప్రజలతో మమేకమై పనిచేసిన నాయకుడని కొనియాడారు. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండే



స్వభావం ఆయనదన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చేసిన కృషి స్థానిక ప్రజల మనసుల్లో ఎప్పటికీ నిలిచిపోతుందని పేర్కొన్నారు.మధుసూదన్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయన సేవలను భవిష్యత్ తరాలకు గుర్తుండేలా చేశారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సామాజిక సేవ వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మ ధుసూద న్‌రెడ్డి స్మారకంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఆయన సేవలను గుర్తు చేసే వేదికగా నిలవడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు ప్రతిభను చాటుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, మధుసూదన్‌రెడ్డి కుటుంబసభ్యులు, అభిమానులు, యువత, క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 35 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత



**తలకొండపల్లి, ఆగస్టు 10, నేటి శుభోదయ :** తలకొండపల్లిమండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన తిరుమని శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా రూ. 35 లక్షల ప్రమాద బీమా చెక్కు అందింది.గత రెండు నెలల క్రితం శ్రీనివాస్ గౌడ్ ప్రమాద వశాత్తు మరణించారు. అయితే, అంతారం గ్రామ మాజీ సర్పంచ్ చంద్రయ్య ప్రత్యేక కృషితో మృతుడు గతంలోనే శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో వార్షిక ప్రీమియం చెల్లించి ప్రమాద బీమా చేయించుకున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు బీమా పరిహారం చెక్కును అంద జేశారు.బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ జడ్పీటీసీ నర్సింహా,మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కటికల శేఖర్ యాదవ్, స్థానిక సర్పంచులు మరియు ఇన్సూరెన్స్ ప్రతినిధులతో కలిసి ఈ చెక్కును మృతుడి కుటుం బానికి హ్యాండోవర్ చేశారు.ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా జీవిత బీమా చేయిం చుకోవాలని సూచించారు. అనుకోని ప్రమాదాలు జరిగి నప్పుడు బీమా సొమ్ము సదరు కుటుంబానికి ఆర్థికంగా కొండంత భరోసానిస్తుందని పేర్కొన్నారు. విపత్కర పరి స్థితుల్లో కుటుంబానికి ఆసరాగా నిలిచిన మాజీ సర్పంచ్ చంద్రయ్యను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్య క్రమంలో స్థానిక సర్పంచ్ బైరపాక జంగమ్మ బాలస్వామి,పలువురు రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, బీమా సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అసోసియేషన్ ఎన్నికలలో విజయం సాధించిన సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** ఖమ్మం పోలీస్ అసోసియేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి, నూతన కార్యవర్గంగా ఎన్నికైన పోలీసు అధికారులకు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఎన్నికల్లో విజయం సాధించి ఏర్పడిన నూతన కార్యవర్గం మంగళవారం పోలీస్ కమిషనర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ గౌరవాన్ని మరింత పెంచేలా వ్యవహరించాలని, పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం అంకితభావంతో పని చేసేలా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆకాంక్షిస్తున్నా మన్నారు.బి. హేమనాథ్ అధ్యక్షులు,కె. జగదీష్ ఉపాధ్యక్షులు,వి. సురేష్ ఉపాధ్యక్షులు, బి. వీరభద్రం కార్యదర్శి,కె. సుధాకర్, సంయుక్త కార్యదర్శి,బి. అప్పారావు నిర్వహణ కార్యదర్శి,టి. నరసింహారావు కోశాధికారి, ఈసీ సభ్యులుగా వై. వెంకటేశ్వర్లు, వి. హరికృష్ణ,కె. సురేష్,టి. జమలయ్య, ఎన్. ఎడుకొండలు,టి. రేణుక. కార్యక్రమంలో ఏసీపీ సాంబరాజు, ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్ పాల్గొన్నారు.

# ఆశ వదులుకున్న ఫోన్లు పదిలం..

## - తలకొండపల్లి పోలీసుల 'క్రైమ్' నిఘా భేష్!

- **తలకొండపల్లి ఇన్‌స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి, ఎస్సై కె. శేఖర్..**



**తలకొండపల్లి, ఆగస్టు 11, నేటి శుభోదయ :** సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంలో తలకొండపల్లి పోలీసులు అద్భుత విజయం సాధించారు. మండ లంలోని వివిధ గ్రామాల్లో పోగొట్టుకున్న, దొంగతనానికి గురైన 10 మొబైల్ ఫోన్లను కేంద్ర ప్రభుత్వ 'సీఈఐఆర్' (CEIR – Central Equipment Identity Register) పోర్టల్ ద్వారా శోధించి, బాధితులకు అందజేశారు.మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ వి.జానకిరామ్ రెడ్డి, ఎస్సై కె. శేఖర్ చేతుల మీదుగా రికవరీ చేసిన ఫోన్లను బాధితులకు అప్ప గించారు.కానిస్టేబుల్ జాషువా కృషి అమోఘం:గత కొంతకాలంగా మండల వ్యాప్తంగా ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై తలకొండపల్లి పిఎస్ క్రైమ్ కానిస్టేబుల్ జాషువా ప్రత్యేక దృష్టి సారించారు. సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో, టెక్నికల్ ఆధా రాలను విశ్లేషించి నిరంతర నిఘా ద్వారా ఈ 10 ఫోన్లను ట్రేస్ చేసి రికవరీ చేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ జాషువా చూపిన చొరవ, ప్రతిభను ఇన్‌స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి ప్రత్యేకంగా అభినం దించారు.నమ్మకం పెంచడమే లక్ష్యం:ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను కాపాడటం, బాధి తులకు త్వరితగతిన న్యాయం చేయడమే పోలీస్ శాఖ ప్రధాన కర్త వ్యమని పేర్కొన్నారు. ఇలాంటి రికవరీల వల్ల పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం మరింత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఫోన్ పోగొట్టుకున్న వారు వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.బాధితుల ఆనందం.. పోలీసులకు కృతజ్ఞతలు:పోగొట్టుకున్న ఫోన్లు మళ్లీ దొరు కుతాయనే ఆశ వదులుకున్నామని, కానీ పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తమ మొబైల్స్ చేతికి అందించడం పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేశారు. తలకొండపల్లి పోలీసుల కృషికి వారు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు.

# పెన్షన్ దరఖాస్తుల పరిశీలనకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలి

- **రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు**





**ఖమ్మం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పెన్షన్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెన్షన్ దరఖాస్తుల వెరి ఫికేషన్ కోసం నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 16 కౌంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు, కార్పొరేషన్ ఆఫీసులో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పెన్షన్ దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి పెన్షన్ దరఖాస్తు మొదట సంబంధిత వార్డు ఆఫీసర్ వద్దకు చేరి, అక్కడి నుంచి డిప్యూటీ కమిషనర్ ద్వారా కలెక్టర్ కార్యాలయానికి పంపే విధంగా ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. దరఖాస్తుల్లో ఏవైనా లోటుపాట్లు ఉన్నట్లయితే వాటిని వెంటనే కమిషనర్ దృష్టికి తీసుకురావాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.అనంత్ టెక్నాలజీస్ ద్వారా అందిన అన్అసెస్డ్ ప్రాపర్టీలను గుర్తించి, ప్రతిరోజూ కనీసం 10 ప్రాపర్టీల చొప్పున పరిశీలన ప్రక్రియను పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు.అదేవిధంగా, ప్రతి రెవెన్యూ దరఖాస్తు పురోగతిని గూగుల్ షీట్ ద్వారా స్వయంగా పర్యవేక్షిస్తానని కమి షనర్ తెలిపారు. పెన్షన్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యే వరకు వార్డు ఆఫీసర్లు పెన్షన్ దరఖాస్తుల పనిపై ప్రత్యేక దృష్టి సారించాలని, అదే సమయంలో ట్యాక్స్ కలెక్షన్ బాధ్యతలను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు సమర్థవంతంగా నిర్వహిం చాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పెన్షన్ దరఖాస్తుల పరిశీలన, వెరిఫికేషన్, పరిష్కార ప్రక్రియలో పారదర్శకతతో పాటు వేగం ఉండేలా అన్ని స్థాయిల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిష నర్ ఆదేశించారు.

# ఆర్థిక ఆరోపణలపై మంథని మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్ - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**మంథని, ఆగస్టు 11, నేటి శుభోదయ :** మంథని మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీ కె.ఎన్. జయ ప్రకాశ్‌పై వచ్చిన ఆర్థిక ఆరో పణల నేపథ్యంలో సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఆగస్టు 7న మంథని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు శ్రీ కె.ఎన్. జయ ప్రకాశ్‌పై పలు ఆర్థిక ఆరోపణలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో వచ్చిన ఫిర్యా దులను తీవ్రంగా పరిగణించి ప్రాథమికంగా విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు.ప్రాథమిక విచారణలో విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం, విధుల పట్ల అంకితభావం లోపించడం, ప్రభుత్వ ఉద్యోగికి తగని ప్రవర్తన వంటి అంశాలు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (ప్రవర్తనా) నిబంధనలు, 1964లోని రూల్ 3(1), 3(2) నిబంధనలను ఉల్లంఘిం చినట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు.శాఖాపరమైన విచారణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) రూల్స్, 1991లోని రూల్ 20 ప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విచారణ పూర్తయ్యే వరకు తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (CCA) రూల్స్, 1991లోని రూల్ 8(1) ప్రకారం శ్రీ కె.ఎన్. జయ ప్రకాశ్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. సస్పెన్షన్ కాలంలో ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లరాదని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం సస్పెన్షన్ కాలంలో జీవ నాధార భత్యంతో పాటు డి.ఏ. మరియు



ఇతర పరిహార భత్యాలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది నిబంధనలకు అనుగుణంగా విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా విధులు నిర్వహిం చాలని ఆదేశించారు.

# ఆరుట్ల గ్రామంలో శ్రీ మహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

- **మహాలక్ష్మి సిండికేట్ అధ్యక్షుడు అంతటి రాజు గౌడ్**
  **వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో సోమవారం రాత్రి శ్రీ మహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ అధ్యక్షుడు అంతటి రాజుగౌడ్ ఆధ్వర్యం లోమహాలక్ష్మి గ్రూప్ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్య క్షుడు నూకం బాలరాజ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి శాలువలతో ఘనం గాసన్మా నించారు జన్మదిన వేడుకలకు హాజరైన వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ మాట్లాడుతూ బా లరాజు ముదిరాజ్ గ్రామంలో అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఎవ్వరికి ఎలాంటి ఆపదవ చ్చిన నేను ఉన్నాను అంటూ భరోసా ఇచ్చే గొప్ప వ్యక్తి గొప్పనాయకుడు బాలరాజు ముదిరాజ్ అన్నారు. రాజకీయకంగా ఎదిగి ప్రజాప్రతినిధి హోదాలోజన్మదిన వేడుకలు జరుపుకోవాలని కో రుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ మహాలక్ష్మి గ్రూప్ సభ్యులు,పల్లె శ్రీనివాస్ గౌడ్ ,నూతనగంటి కృష్ణ,మాడపాకుల యాదగిరి,తవిటి నరసింహ ముదిరాజ్,ఆమంచ సంతోష్,అంతటి కృష్ణ గౌడ్, ఎన్నుదుల రాకేష్ ,మాడపాకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాలనీ వద్ద బస్సులు నిలిపేలా చర్యలు :డిపో మేనేజర్ హామీ..

**శామీర్ పేట, ఆగస్టు 11, నేటి శుభోదయ :** లల్గడి మలక్‌పేట్ అంబేద్కర్ కాలనీ వద్ద ఆర్టీసీ బస్సులు నిలపకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు సమస్యను డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం అంబేద్కర్ కాలనీవాసులతో కలిసి హకీంపేట్ డిపో మేనేజర్‌ను కలిసి సమస్యను వివరించారు.గత జూలై 20న అంబేద్కర్ కాలనీ అభ్యర్థన నిలయం వద్ద బస్సులు నిలపడం లేదని డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసిన విషయం గుర్తుచేశారు. అప్పట్లో సమస్యను పరిష్కరిస్తామని మేనేజర్ సానుకూలంగా స్పందించినప్పటికీ, కొందరు బస్సు డ్రైవర్లు, కండక్టర్లు కాలనీ వద్ద బస్సులు నిలపడం లేదని తెలిపారు. అంతేకాక ప్రయాణికులతో దురుసుగా మాట్లాడుతున్నారని ఫిర్యాదు చేశారు.సమస్యను పరిశీలించిన డిపో మేనేజర్ ఇకపై అంబేద్కర్ కాలనీ వద్ద బస్సులు నిలిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించే డ్రైవర్లు, కండక్టర్లపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పిసిపిఎన్డిటి )అమలుపై జిల్లా సలహా కమిటీ సమావేశం




**ఖమ్మం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** పి సి పి ఎన్ డి టి చట్టం 1994 అమలుపై జిల్లా సలహా కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు అధ్యక్షతన ఖమ్మంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని స్కానింగ్ సెంటర్లు నమోదు, పునరుద్ధరణ, ఫారం ఎఫ్ నిర్వహణ, రికార్డుల పరిరక్షణ తదితర అంశాలపై సమీక్షించారు. లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టడంతో పాటు, చట్ట నిబంధనలను ఉల్లంఘించే సంస్థలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డి ఎం హెచ్ ఓ డాక్టర్ డి రామారావు సూచించారు. ఆడ శిశువుల పట్ల వివక్షను నివారించి, బాలికల జననాలను ప్రోత్సహించేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డా. వేణుగోపాల్ రెడ్డి, డా. బిందు శ్రీ, డా. లక్ష్మీనారాయణ, డా. మోతియా, స్టాటిస్టికల్ ఆఫీసర్ వీరయ్య, డిప్యూటీ డెమో వెంకటేశ్వరరాజు, డీడీఎం నాగరాజు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు డా. వేణు మాధవ రావు, డా. ప్రదీప్ బాబు, డా. కె. మాధవి, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు, ఐఎంఏ, ఎన్జీవో ప్రతినిధులు ఎం. కుమ్మిదిని దేవి, జాగృతి ఎన్జీవో సెక్రటరీ, ఎం. కోటేశ్వరరావు, ఐఎంఏ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు సేంద్రియ వ్యవసాయం ఎంతో మేలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** మంగళవారం యాచారం మండలంలోన రైతు వేదిక చౌదరిపల్లిలో ఆత్మవారి ఆధ్వర్యంలో ప్రకృతి సేంద్రీయ వ్యవసాయ,ఎలినినో ప్రభావం,వివిధ ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డాక్టర్ దిలీప్ చౌదరిపల్లి,తులేకుర్దు సర్పంచులు,అభ్యుదయ రైతులు లతో గ్రామంలో ఎలాంటి పంటలు వేస్తున్నారు,సేంద్రీయ వ్యవసాయ,ఎలినినో ప్రభావం, ఆరుతడి పంటలు,పాడి పరిశ్రమ,కోళ్ళ పెంపకం,మిశ్రమ పంటలు,కూరగాయ,పండ్ల తోట పంటలుగురించి తెలిసికొని,ఆవిషయాల మీద సేంద్రీయ వ్యవసాయ మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గల వ్యవసాయ పద్ధతులు తెలపడం జరిగింది.ఇందులో చౌదరి పల్లి క్లస్టర్ గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు,అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## యుడిఎఫ్ పనులు వేగవంతం చేయాలి

### - మున్సిపల్ కమిషనర్



**ఖమ్మం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించి, పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రత్యేకంగా యుడిఎఫ్ పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ఫుట్‌పాత్ నిర్మాణ పనులను కూడా త్వరితగతిన చేపట్టాలని సూచించారు. ప్రధాన రహదారులపై ఎక్కడైనా ప్యాచ్ వర్క్స్ అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటిని వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.స్ట్రీట్ లైట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లు పనిచేస్తున్నాయా లేదా పరిశీలించి, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టి అన్ని లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎలినోవా ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలో ఎక్కడా నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా పైప్‌లైన్లలో లీకేజీలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, నీరు వృథాగా పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే, వరద పరిస్థితులపై ప్రత్యేక సమావేశం నిర్వహించి, ప్రభావిత ప్రాంతాల స్పెషల్ ఆఫీసర్లు, సిబ్బంది, వాలంటీర్లతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. వాలంటీర్లతో నిరంతరం టచ్‌లో ఉంటూ, ఆయా ప్రాంతాల్లో పరిసితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

## లక్ష మంది తో సంగారెడ్డి లో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ

### - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి, ఆగస్టు 11, నేటి శుభోదయ :** ఈనెల 15న సంగారెడ్డిలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లపై సచివాలయంలోని తన ఛాంబర్‌లో నీటిపారుదల, పౌర సరఫరా శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నత స్థాయి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ్‌ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, మంత్రి దామోదర రాజనర్సింహ వైరల్ ఫీవర్‌తో బాధపడుతుండటం వల్ల ఈ సమావేశానికి హాజరుకాలేకపోయారు.ఈ సందర్భంగా సభకు భారీ జన సమీకరణ, వేదిక ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డికి చేరుకుంటారని, సాయంత్రం 4 గంటల వరకు సంగారెడ్డి లో ఉంటారని నేతలు వెల్లడించారు. సీఎం సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని, జన సమీకరణ, భద్రత, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్, జగ్గారెడ్డి అధికారులకు సూచించారు.ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాల నుండి నియోజకవరానికి ఒకరు చొప్పున, మొత్తం పది మంది లబ్దిదారులకు సీఎం రేవంత్ రెడ్డి సభా వేదికపైనే స్వయంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తారని మంత్రి తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు సూచించారు. సుమారు లక్ష మంది జనంతో ఈ భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## చైతన్య యాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి

- **నగరంలో మూడు ప్రాంతాల నుంచి ప్రదర్శనలు**
- **భక్తరామదాసు కళాక్షేత్రంలో సభ**
- **హాజరుకానున్న కూనంనేని, బాగం**




**ఖమ్మం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపులో భాగంగా జిల్లాలో జరిగిన ప్రజా చైతన్య యాత్ర ముగింపు సందర్భంగా ఈనెల 13న ఖమ్మంలో ముగింపు సభ జరుగుతుందని సిపిఐ నగర కార్యదర్శి ఎస్ కే జానిమియా తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో మూడు ప్రాంతాల నుంచి భారీ ప్రదర్శనలు నిర్వహించనున్నామన్నారు. మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో పగడాల మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జానిమియా మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ, మార్పును కాంక్షిస్తూ 20 మండలాల్లో చైతన్య యాత్రను నిర్వహించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా "ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించడం జరిగిందని జానిమియా తెలిపారు. ముగింపు సందర్భంగా ఖమ్మం రోటరీ నగర్, అల్లిపురం క్రాస్ రోడ్డు, నయాబజార్ కళాశాల నుండి ప్రదర్శనలు ప్రారంభమవుతాయన్నారు. రోటరీ నగర్ నుండి ప్రారంభమయ్యే ప్రదర్శన మమత రోడ్డు, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా జెడ్పి సెంటర్ కు చేరుకుంటుందనీ, అల్లిపురం క్రాస్ రోడ్డు నుంచి ప్రారంభమయ్యే ప్రదర్శన ముస్తఫా నగర్ మీదుగా జెడ్పి సెంటర్కు చేరుకుంటుందని, నయాబజార్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన త్రీటౌన్ మీదుగా జెడ్పి సెంటర్కు చేరుకుంటుందని అక్కడి నుంచి మహా ప్రదర్శనగా భక్తరామదాసు కళాక్షేత్రంకు చేరుకుంటుందని జానిమియా తెలిపారు. అక్కడ సభ జరుగుతుందని తెలిపారు.

**- సభకు హాజరు కానున్న కూనంనేని**

భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగే సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని –సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు పాల్గొంటారని జానిమియా తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, నాయకులు వరదా నర్సింహారావు, సైదా, యాకూబ్, దుర్గానాథ్ పాల్గొన్నారు.

## గడ్డమీది తండాలో ఘనంగా బంజారా తీజ్ వేడుకలు

- **బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన వేడుకలు**
- **సంప్రదాయ దుస్తుల్లో మహిళలు, యువతుల సందడి**



**నిజామాబాద్ రూరల్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు రూపంగా నిలిచే తీజ్ పండుగ వేడుకలు గడ్డమీది తండాలో మంగళవారం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. తండాలోని మహిళలు, యువతులు సాంప్రదాయ బంజారా దుస్తులు ధరించి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.తీజ్ పండుగలో భాగంగా మహిళలు, యువతులు తీజ్ బుట్టలను నెత్తిన పెట్టుకొని తండాలో ఊరేగింపుగా వెళ్లారు. బంజారా సంప్రదాయ పాటలు, నృత్యాలతో సందడి చేస్తూ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా తీజ్ పండుగ ప్రాధాన్యతను, బంజారా సంస్కృతి సంప్రదాయాలను పలువురు వివరించారు.ఈ కార్యక్రమంలో తండా నాయక్ బాల్ రాజ్ నాయక్, తండా కారోబారీ బద్య, కాశీరామ్, మోహన్, గంగాధర్, దరిసింగ్, రాజు, ప్రకాష్, రాజేందర్, రామ్ రాజు, ఉప సర్పంచ్ రవి, బాల్ కిషన్ నాయక్, గిరిజన జన సమితి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు. తీజ్ వేడుకలు తండాలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి.

# తెలంగాణ ఉద్యమకారుడు అపన్నహస్తం కోసం ఎదురుచూపు

**నిజామాబాద్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** బాదావత్ భగవాన్ నాయక్ 2001వ సంవత్సరంలో తెలంగాణ రైతు కార్మిక పార్టీని స్థాపించి 2005 నుండి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాల్లో అనేక ర్యాలీలో నిరసనల్లో పాల్గొని ఆందోళనలు చేస్తున్న సమయంలో అనేకసార్లు జైలుకు వెళ్లడం జరిగింది. తెలంగాణ సాధన కోసం మూడు సార్లు ఎంపి గా,ఐదుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ ఉద్యమం కాలంలోనే ఆయన యొక్క సొంత ఇల్లు వ్యక్తిగతంగా 50 కోట్లకు పైగా నష్టపోయిన మొక్కవోని దీక్షతో ధైర్యంగా ఉద్యమంలో పాల్గొన్న 1995 నుండి 2004 వరకు సిరికొండ మండలం తుంపల్లి ప్రాథమిక వ్యవసా య సహకార సంఘం చైర్మన్ గా బాధ్యత లు కూడా నిర్వహించారు. ఆయనకు రెండు కిడ్నీలు చెడిపోవడంతో 2021 లో ఈ విషయం నిర్ధారణ అయింది అప్పటినుండి ఇప్పటి వరకు రోజు ఒకసారి డయాలసిస్ చేయించుకుంటూ జీవనం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడి కిడ్నీ మార్పిడి అవసరం ఉండడంతో నిమ్స్ ఆస్పత్రిలో జీవనాధార పథకం ద్వారా అప్లికేషన్ ఇవ్వడం జరిగిందని కానీ వారు ఐదు సంవత్సరాల వరకు వెయిటింగ్ లో ఉందని తెలిపారు.ప్రైవేటు ఆస్పత్రుల్లో అడిగితే కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ కి రెండు కోట్ల యాభై లక్షల రూపాయల వరకు ఖర్చు ఖర్చు అవుతుందని పేర్కొన్నారు. ఆపరేషన్ చేయించుకోవడానికి అవసరమైన ఆర్థిక వనరులు లేకపోవడం వల్ల కిడ్నీ దాతలు ముందుకు రావాలని సాధ్యమైనంత మట్టుకు ఆన్ చేయాలంటే విలేకరుల సమావేశం ద్వారా ప్రజలను కోరారు. ఫోన్ పే నెంబర్ 93965 27330 అకౌంట్ నెంబర్ 306 7787 1689 ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ SBIN0009789 ఆర్థిక సహాయం చేయాలని ఆయన కోరారు.



# రెండు దశాబ్దాల సమస్యకు విద్యుత్ వెలుగు

**మల్కాజిగిరి, ఆగస్టు 11, నేటి శుభోదయ :** సుధానగర్ మోడల్ కాలనీలో రెండు దశాబ్దాలుగా వేధిస్తున్న విద్యుత్ సరఫరా సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఆనంద్‌బాగ్ ఉపకేంద్రం పరిధిలోని 5, 6, 7, 8, 9వ వీధుల్లో ఇన్నాళ్లుగా ఏకదశ విద్యుత్ సరఫరా మాత్రమే ఉండటంతో తరచూ విద్యుత్ తీగలు కాలిపోవడం, సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పరిష్కారం కాకపోవడంతో స్థానికులు ఇటీవల ఆనంద్‌బాగ్ ఉపకేంద్రం సహాయ ఇంజినీర్ శ్రీనివాసుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన కాలనీలో స్వయంగా పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. సమస్య తీవ్రతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రత్యేక చొరవతో ఏకదశ స్థానంలో త్రిదశ విద్యుత్ సరఫరా ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.దీంతో ఆయా వీధుల్లో త్రిదశ విద్యుత్ సరఫరా అందుబాటులోకి వచ్చింది.



రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న సమస్య పరిష్కారం కావడంతో సుధానగర్ మోడల్ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపిన సహాయ ఇంజినీర్ శ్రీనివాసులు, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వాతంత్ర్య వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్-మల్కాజిగిరి, ఆగస్టు 11, నేటి శుభోదయ :** జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 15న జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్లపై బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.వేడుకలకు హాజరయ్యే అధికారులు, సిబ్బంది, అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించా రు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో గౌరవ వందనం, బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. వేదిక, కుర్చీలు, బారికేడ్లు, సీటింగ్ తదితర ఏర్పాట్లను ఆర్‌అండ్‌బీ అధికారులు పూర్తి చేయాలని ఆదేశించారు. వేదికను రంగురంగుల పూలతో అలంకరించే బాధ్యతను ఉద్యానవన శాఖ అధికారులు చేపట్టాలన్నారు.వేడుకల ప్రాంగణంలో మైకులు, ధ్వని పరికరాలను ఏర్పాటు చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులకు సూచించారు. పాఠశాల విద్యార్థులతో దేశభక్తిని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు అన్ని శాఖల నుంచి అర్హులైన ఉద్యోగుల వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. వేడుకల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ కోరారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, కీసర ఆర్డీఓ వెంకట్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి : మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు

**ఖమ్మం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** ఖమ్మం నగరపాలక సంస్థలో పారిశుధ్యం, వాహనాల నిర్వహణ, డంపింగ్ యార్డు, డ్రైన్ల శుభ్రతపై సమీక్షఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణ, మున్సిపల్ వాహనాల వినియోగం, స్వీపింగ్, డంపింగ్ యార్డు నిర్వహణ, ఫాగింగ్, డ్రైన్ల శుభ్రత తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ వాహనాలపై విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ల నియామకం, విధుల కేటాయింపును సమీక్షించి, అవసరమైన చోట నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.డంపింగ్ యార్డు, ప్రవేశ ద్వారం వద్ద సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ, భద్రతను పటిష్టం చేయాలని సూచించారు.డంపింగ్ యార్డులోని అంతర్గత రహదారుల పరిస్థితిని పరిశీలించి, మరమ్మతులు, అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేసి ప్రాధాన్యతతో పనులు చేపట్టాలని ఆదేశించారు.డంపింగ్ యార్డు నిర్వహణ, పరిశుభ్రత, పర్యవేక్షణలో లోపాలపై సంబంధిత ఇన్‌చార్జికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు.స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్లతో సహా అన్ని పారిశుధ్య వాహనాలను నిబంధనల ప్రకారం టెండర్/కాంట్రాక్ట్ విధానంలోకి తీసుకురావాలని సూచించారు. పనిచేయని ఫాగింగ్ యంత్రాలను వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావడంతో పాటు అవసరాన్ని బట్టి కొత్తగా 10 ఫాగింగ్ యంత్రాల కొనుగోలుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.నగరంలోని అన్ని డ్రైన్లలో పేరుకుపోయిన చెత్త, మురుగును తొలగించేందుకు 10 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య గ్యాంగులను ఏర్పాటు చేసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.పారిశుధ్య సిబ్బంది విధుల కేటాయింపు, పర్యవేక్షణను మరింత పటిష్టం చేయాలని సూచించారు.అదేవిధంగా డంపింగ్ యార్డు బాధ్యతలను శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్.కే. అహ్మద్ పాషా అహ్మద్, యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబిసి) కార్యక్రమ బాధ్యతలను శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి. శంకర్, కంపోస్ట్ షెడ్ బాధ్యతలను శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె. మల్లయ్యకు కేటాయిస్తూ అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని సూచించారు.కేటాయించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ బాధ్యత, జవాబుదారీతనంతో పని చేయాలని కమిషనర్ ఆదేశించారు. ప్రతి అంశంపై తీసుకున్న చర్యల వివరాలతో రోజువారీ యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ఏటిఆర్) సమర్పించాలని స్పష్టం చేశారు.నగర పారిశుధ్యం, ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు.



# ఎల్ ఆర్ ఎస్ - ఎల్ 1 దరఖాస్తులు పరిష్కరించాలి

- బిల్డింగ్, గ్రీవెన్స్ దరఖాస్తులను టైమ్‌బాండ్‌లో పూర్తి చేయాలి
- టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్షలో మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు



**ఖమ్మం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఎల్‌ఆర్ ఎస్ దరఖాస్తుల్లో ఎల్ 1 స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ సెప్టెంబర్ 30వ తేదీలోగా పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా బిల్డింగ్ అనుమతులకు సంబంధించిన దరఖాస్తులను నిర్ణీత టైమ్‌బాండ్‌లోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలన, అనుమతుల ప్రక్రియలో జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గ్రీవెన్స్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వచ్చిన ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా అటెండ్ చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు.

# యువ ఆపదమిత్ర శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి

**- మద్దుల వెంకట రాంబాబుజిల్లా యువ అధికారి,మేరా యువ భారత్**

**ఖమ్మం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ మరియు మేరా యువ భారత్ వారి ఆధ్వర్యంలో యువ ఆపదమిత్ర కార్యక్రమంలో భాగంగా సామాజిక స్పృహ కల్గిన యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లుగా మేరా యువ భారత్ ఖమ్మం జిల్లా యువ అధికారి మద్దుల వెంకట రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు. సమాజం వరదలు, కరువు, భూకంపాలు, కరోనా వంటి విపత్కర సమయంలో ఆపత్కాలంలో ఉన్నప్పుడు సహాయక చర్యలు చేపట్టడానికి భద్రతా దళాలకు అండగా ఉండటానికి యువతను సుశిక్షితులను చేసే అద్భుతమైన కార్యక్రమం ఇదని వెల్లడించారు.వారం రోజుల పాటు 6వ బెటాలియన్ టీజీఎస్పీ చాతకొండ, భద్రాద్రి కొత్తగూడెంలో జరిగే ఈ శిక్షణ శిబిరం అన్ని ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని, ఆపత్కాలంలో ఉపయోగకరంగా ఉండే ఒక ఎమర్జెన్సీ కిట్ తో పాటు, శిక్షణ పొందినట్లు ప్రభుత్వ సర్టిఫికెట్ కూడా ఇస్తుందని తెలిపారు.

**- దరఖాస్తు చేసుకోవాల్సిన వారి అర్హతలు**

1. ప్రభుత్వం జారీచేసిన అడ్రెస్స్ ప్రూఫ్ లో ఖమ్మం / భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన వారై ఉండాలి.
2. వయస్సు 18 – 40 ఏళ్ల మధ్యలో ఉండాలి.
3. విద్యార్హత కనీసం 7 వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి.
4. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలి.
5. దరఖాస్తుకు ఈ నెల 25 చివరి తేది.

గ్రామాల్లోని యువత, విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు పెద్దఎత్తున నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.పూర్తి వివరాల కోసం పాత బస్ స్టాండ్ సమీపంలోని మై భారత్ కార్యాలయంలో ( నెహ్రూ యువకేంద్రం) సంప్రదించగలరు.ఫోన్: కార్యాలయం మేరా యువ భారత్, ఖమ్మం91773 29258.

# అంబేద్కర్ యువజన విభాగం మాజీ అధ్యక్షుడు సతీష్ కుటుంబాన్ని పరామర్శించిన షాబాద్ మాజీ జడ్పిటిసి సభ్యులు పట్నం అవినాష్ రెడ్డి



**షాబాద్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ యువజన విభాగం మాజీ అధ్యక్షుడు మల్ల గళ్ళ సతీష్ కుమార్ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందిన విషయం ఎంతో బాధాకరమని, చిన్న వయసులోనే అందరికీ దూరం కావడం జర్నించుకోలేని విషయమని షాబాద్ మండల మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. అనంతరం 20వేల రూపాయల నగదును ఆర్థిక సహాయం గా అందించి అన్నివేళలా సతీష్ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు జడల రాజేందర్ గౌడ్, ముక్రమ్ ఖాన్, రాజేందర్ , కరుణాకర్, వెంకటేష్, నర్సింలు, రవి పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలకు వైద్య సాయం

## - కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్–మల్కాజిగిరి, ఆగస్టు 11, నేటి శుభోదయ :** తీవ్రమైన ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న అర్హులైన ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పేదలకు ఆర్థిక చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం డాక్టర్ అంబేద్కర్ వైద్య సహాయ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. వార్షిక కుటుంబ ఆదాయం రూ.5 లక్షల్లోపు ఉన్న అర్హులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, భావజాలాన్ని ప్రచారం చేయడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే లక్ష్యంతో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ పనిచేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. 2004 జనవరి నుంచి ఈ వైద్య సహాయ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.పథకం కింద గుండె శస్త్రచికిత్సకు గరిష్ఠంగా రూ.1.50 లక్షలు, మూత్రపిండాల శస్త్రచికిత్స, డయాలసిస్‌కు రూ.3.50 లక్షలు, క్యాన్సర్ చికిత్సకు రూ.2.50 లక్షలు, మెదడు శస్త్రచికిత్సకు రూ.2 లక్షలు, మూత్రపిండం లేదా ఇతర అవయవ మార్పిడికి రూ.3.50 లక్షలు, వెన్నెముక శస్త్ర చికిత్సకు రూ.1.50 లక్షల వరకు ఆర్థిక సాయం అందించనున్నట్లు వివరించారు. ఇతర ప్రాణాంతక వ్యాధులకు గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు సహాయం లభిస్తుందని తెలిపారు.పథకం పరిధి, ప్రయోజనాలను మరింత విస్తరించేందుకు 2026లో సమగ్రంగా సవరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అర్హత కలిగిన వ్యాధుల పరిధితో పాటు పథకం కింద గుర్తింపు పొందిన ఆసుపత్రుల సంఖ్యను కూడా పెంచుతున్నట్లు పేర్కొన్నారు.అర్హులైన వారు నిర్దేశిత దరఖాస్తు నమూనాలో పోస్టు ద్వారా వైద్య సాయం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు నమూనా, మార్గదర్శకాలు, ఇతర వివరాల కోసం డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

# శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయానికి విరాళం అందజేసిన చిలుక ఉపేందర్ రెడ్డి

## - మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ (MMC)



**కొత్తపేట, ఆగస్టు 11, నేటి శుభోదయ :** కొత్తపేట డివిజన్ పరిధిలోని భారత్ నగర్ లో శ్రీ పోచమ్మ దేవాలయంలో అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ ఆహ్వాన పత్రికను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుక ఉపేందర్ రెడ్డి– గారికి అందజేసిన కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు దేవాలయ అభివృద్ధికి సహకరిస్తూ అక్షరాల ₹51000/– రూపాయల విరాళాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మామిడి రామచందర్, ఆకుల వెంకటేష్, మధుసూదన్, సత్యం, శ్రీనివాస్, బాలాజీ, మల్లేష్, శంకర్, కృష్ణ, పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం రెపరెపలాడాలి

## – బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి



**గడ్డి అన్నారం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చిన 'హర్ ఘర్ తిరంగా' పిలుపులో భాగంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి  ఈరోజు ఉదయం తన నివాసంలో జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. త్రివర్ణ పతాకం కేవలం ఒక జెండా కాదని, దేశ గౌరవానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు, భారతీయుల ఐక్యతకు ప్రతీక అని అన్నారు.దేశభక్తి స్ఫూర్తిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రతి భారతీయ పౌరుడు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ జెండాతో ఫోటో దిగిన అనంతరం harghartiranga.com వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేసి దేశభక్తి భావాన్ని చాటుదామని బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి అన్నారు.

# వర్షాకాలం లో రాజేంద్రనగర్ జోన్ పరిధిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు : జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి








**రాజేంద్రనగర్, ఆగస్టు 10, నేటి శుభోదయ :** జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్ వీ కర్ణన్ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ జోనల్ పరిధిలో ప్రత్యేక మాన్సూన్ డ్రైవ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.  రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని ఆరు సర్కిళ్లలో గల 29వార్డులలో మంగళవారం నుంచి ఈ నెల 21 వ తేదీ వరకు దశల వారీగా మాన్సూన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సోలిపేట శ్రీనివాస్ రెడ్డి  తెలిపారు.ఇందులో భాగంగా మంగళవారం  పారిశుధ్య విభాగం లో 54 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను, 18.5 మెట్రిక్ టన్నుల సీ అండ్ డీ వ్యర్థాలను తొలగించటం జరిగిందన్నారు. పట్టించుకోకుండా వదిలివేయబడిన రెండు వాహనాల తరలించటానికి నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు.  52 గృహాలను స్వచ్ఛ ఆటోల ద్వారా చెత్త సేకరణకు అనుసంధానం చేశామన్నారు. అక్రమంగా కన్ స్ట్రక్షన్ , డెమోలిషన్ ( సీ అండ్ డీ) వ్యర్థాలు డంప్ చేసిన వారికి జరిమానా విధించబడుతుందని అని హెచ్చరించటం జరిగిందన్నారు –ఈ ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా జోన్ పరిధిలోని వార్డుల్లో టౌన్ ప్లానింగ్ విభాగం నందు 12– గేటెడ్ కమ్యూనిటీలు, హై–రైజ్ భవనాల్లో పిట్ హోల్స్ (నీటి నిల్వ/వర్షపు నీటి పారుదల గుంతలు) సక్రమంగా పనిచేస్తున్నాయా అనే అంశంపై సర్వే నిర్వహించబడిందన్నారు .రెసిడెన్షియల్ భవనాల సర్వే పూర్తి చేయటం, ఇంజినీరింగ్ విభాగం నందు రోడ్డు పైన గల 29 గుంతలని పూడ్చటం, 28 ఇంకుడు గుంతలని శుభ్రం చేయటం, 1.5 మెట్రిక్ టన్నుల సిల్ట్/ఫ్లోటింగ్ మెటీరియల్ను తొలగించటం జరిగిందన్నారు.ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు . ఇందులో భాగంగా 3109 గృహల నందు యాంటి లార్వా ఆపరేషన్ స్ కార్యకలాపాలు, 12 ప్రాంతాలలో ఫాగింగ్ నిర్వహించడంజరిగిందన్నారు. 6 ప్రదేశాలలో ఐ ఈ సీ కార్యక్రమాలు చేపట్టడం, 11 విధి కుక్కలను పట్టు కోవటం, 13 కుక్కలకు వ్యాక్సినేషన్ చేయటం, 14 కుక్కలను షెల్టర్ హోమ్స్ కు తరలించటం జరిగిందన్నారు UCD అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ విభాగం నందు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో 93 మంది సభ్యులు పాల్గొన్నారు. 795 మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ పూర్తి చేయటం జరిగిందన్నారు . అర్బన్ బయోడైవర్సిటీ డిపార్ట్ మెంట్ నందు రాజేంద్రనగర్ జోన్ పరిధిలో 5.5 మెట్రిక్ టన్నుల కత్తిరించిన చెట్ల కొమ్మలను తొలగించటం, పార్కుల నుంచి 1.5 మెట్రిక్ టన్నుల పొడి/తడి వ్యర్ధాలను తరలించారన్నారు.సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ జీహెచ్ఎంసీ సిబ్బందికి సహకరించి ప్రత్యేక డ్రైవ్ ను విజయవంతం చేయాలని జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# బిజెపి సీనియర్ నాయకులు శ్రీ అశ్విన్ సింగ్ ఠాగూర్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలారం బండి & తొట్టెల కార్యక్రమం





**కొత్తపేట, ఆగస్టు 11, నేటి శుభోదయ :** కొత్తపేట డివిజన్ పరిధిలో ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా మోహన్ నగర్ జనప్రియ క్వార్టర్స్ అసోసియేషన్ సభ్యులు, బిజెపి సీనియర్ నాయకులు శ్రీ అశ్విన్ సింగ్ ఠాకూర్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలారం బండి కార్యక్రమంలో, అలాగే ప్రజయ్ నివాస్ ఫేజ్–2లో నిర్వహించిన తొట్టెల కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ నాయకోటి పవన్ కుమార్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం తీసుకుని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంపై అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని శ్రీ నాయకోటి పవన్ కుమార్ ఆకాంక్షించారు.డీజే ఆటపాటలతో, పోతరాజుల విన్యాసాలతో భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాలలో పవన్ కుమార్ గారితో పాటు డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వగ్గుల సుందర్ నారాయణ, అబ్బాడి శ్రీనివాస్ రెడ్డి, కొత్త తిరుమల, బిజెపి జనరల్ సెక్రెటరీ గట్టు మహేష్ కుమార్, ర్యాక శ్రీనివాస్, చందు , తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నగౌని  రవీందర్ గౌడ్



**హయత్ నగర్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** హయత్‌నగర్ లోని శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈరోజు నిర్వహించిన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవంలో హయత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు  చెన్నగౌని రవీందర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ ఎల్‌బీ నగర్ నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ (అడ్మిన్) దాసు మనోజ్ కుమార్ చారి ,సీనియర్ నాయకులు నాగేష్ గౌడ్ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈ పవిత్ర ప్రదేశంలో కొలువుదీరిన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో హయత్‌నగర్ డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగింది.

# నవతెలంగాణ రిపోర్టర్ ను పరామర్శించిన ఆరూరి రమేష్



**వరంగల్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** వర్ధన్నపేట నియోజకవర్గ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ ఎన్టీఅర్ నగర్ గ్రామానికి చెందిన నవతెలంగాణ రిపోర్టర్ బావండ్లపెల్లి కిరణ్ తండ్రి వెంకటయ్య ఇటీవల మృతి చెందగా సోమవారం దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను హనుమకొండ జిల్లా పరకాల మండలం నాగారం గ్రామానికి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ రైతు రుణ విమోచన కమిషన్ మాజి చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వికలాంగుల కార్పొరేషన్ మాజి చైర్మన్ వాసుదేవ రెడ్డి,తదితర సీనియర్ నాయకులు చేరుకొని పరామర్శించారు.అనంతరం వెంకటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ భగవంతుడు కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో 14వ డివిజన్ మాజీ అధ్యక్షుడు ముడుసు నరసింహ సీనియర్ కేతిరి రాజశేఖర్, గంద్రతి భాస్కర్, కొత్తపల్లి యాదగిరి, పత్రి సుభాష్ ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ కోశాధికారి డాక్టర్ కర్రు రాజేందర్ ప్రతీనిధులు ల్యాగల బిక్షపతి, నాయిని కృష్ణ గ్రేటర్ వరంగల్ 13వ డివిజన్ల ఫోరం మాజీ అధ్యక్షుడు నేరెళ్ల రాజు మల్లారెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ జక్కుల రమేష్ గౌడ్, గద్దల శ్రీను, కోట విజయ్, తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# తెలంగాణలో తొలి ఆడబిడ్డల పాదయాత్రకు 19 ఏళ్లు

- హుజూర్‌నగర్ నుంచిహైదరాబాద్ వరకు 500మంది మహిళల చారిత్రక ప్రయాణం
- వెలుగు వనితఆధ్వర్యంలో ఉద్యమ బాట




**హైదరాబాద్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** తెలంగాణ ఉద్యమ చరిత్రలో 2007 సంవత్సరం ఒక ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించింది. తెలంగాణ రాష్ట్ర సాధన ఆకాంక్షను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వెలుగు వనిత ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ నుంచి హైదరాబాద్ వరకు సుమారు 500 మందితో నిర్వహించిన ఆడబిడ్డల పాదయాత్ర అప్పట్లో ప్రత్యేక చర్చనీయాంశంగా నిలిచింది.ఆగస్టు 11న ప్రారంభమైన ఈ చారిత్రక పాదయాత్రకు నేటితో 19 సంవత్సరాలు పూర్తయ్యాయి. తెలంగాణ కోసం మహిళలు ముందుకు వచ్చి వందల కిలోమీటర్లు నడవడం, తమ ఆకాంక్షను ప్రజల ముందు బలంగా వినిపించడం ఆ కాలంలో ఒక సాహసోపేతమైన కార్యక్రమంగా నిలిచింది.ఆడబిడ్డల అడుగుల్లో తెలంగాణ ఆకాంక్షఈ పాదయాత్రకు ప్రధాన ఉద్దేశం తెలంగాణ ప్రజల ఆకాంక్షను, ముఖ్యంగా మహిళల మనోభావాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే. “తెలంగాణ కోసం ఆడబిడ్డల అడుగు” అనే సంకల్పంతో మహిళలు పెద్ద సంఖ్యలో యాత్రలో పాల్గొన్నారు. హుజూర్‌నగర్ నుంచి ప్రారంభమైన యాత్ర హైదరాబాద్ వైపు సాగుతున్న కొద్దీ ప్రజల నుంచి మద్దతు లభించింది. మార్గమధ్యంలో ప్రజలను కలుస్తూ, తెలంగాణ సమస్యలు, ప్రత్యేక రాష్ట్ర అవసరం, మహిళల హక్కులు వంటి అంశాలపై చైతన్యం కల్పిస్తూ యాత్ర ముందుకు సాగింది.యువత సహకారం మరువలేనిదిఈ పాదయాత్ర విజయవంతంగా సాగడంలో యువకుల పాత్ర అత్యంత కీలకంగా నిలిచింది. వందలాది మంది మహిళలు పాదయాత్రలో పాల్గొంటున్న నేపథ్యంలో వారి భద్రత, భోజనం, ప్రయాణం, ఇతర అవసరాలను సమన్వయం చేసేందుకు యువకులు బాధ్యతలు తీసుకున్నారు. రక్షణ ఇన్‌చార్జీలు, ఫుడ్ ఇన్‌చార్జీలు, ట్రావెల్ ఇన్‌చార్జీలు తదితర బాధ్యతలను యువకులు విభజించుకుని నిర్వహించారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాత్రింబవళ్లు పనిచేశారు.పాదయాత్రలో నడిచిన వారితో పాటు వెనుక నుంచి ఏర్పాట్లను చూసిన ఈ యువత సేవ కూడా ఈ చారిత్రక యాత్రలో ఒక ముఖ్యమైన భాగంగా నిలిచింది.క్రమశిక్షణతో సాగిన ఉద్యమ ప్రయాణం500 మంది పాల్గొన్న పాదయాత్రను క్రమబద్ధంగా నిర్వహించడం చిన్న విషయం కాదు. ప్రతి ప్రాంతంలో అవసరమైన ఏర్పాట్లు చేయడం, భద్రతను పర్యవేక్షించడం, ఆహారాన్ని సమకూర్చడం, ప్రయాణ ఏర్పాట్లు చేయడం వంటి అనేక బాధ్యతలను యువత సమర్థంగా నిర్వహించింది.ఒకవైపు మహిళల సంకల్పం.. మరోవైపు యువత సేవాభావం.. ఈ రెండూ కలిసినప్పుడు ఆ పాదయాత్ర ఒక ఉద్యమ ప్రయాణంగా మారింది.తెలంగాణ ఉద్యమంలో మహిళల పాత్రకు నిదర్శనంతెలంగాణ ఉద్యమ చరిత్రను పరిశీలిస్తే మహిళల పాత్రను విస్మరించలేం. గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాల వరకు అనేక మంది మహిళలు ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.2007లో జరిగిన ఈ ఆడబిడ్డల పాదయాత్ర కూడా మహిళలు ఉద్యమంలో తమ గొంతును బలంగా వినిపించిన సంఘటనగా గుర్తుండిపోయింది.తమ భవిష్యత్తు కోసం మహిళలు స్వయంగా రోడ్డెక్కి నడిచిన సందర్భంగా ఈ యాత్రకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది.19 ఏళ్ల తర్వాత కూడా జ్ఞాపకాలు సజీవమేకాలం గడిచింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కానీ 2007లో హుజూర్‌నగర్ నుంచి హైదరాబాద్ వరకు సాగిన ఆ పాదయాత్ర జ్ఞాపకాలు మాత్రం పాల్గొన్న వారి మనసుల్లో ఇంకా సజీవంగానే ఉన్నాయి.అప్పుడు యువకులుగా రక్షణ, ఆహారం, ప్రయాణం వంటి బాధ్యతలు నిర్వహించిన వారు కూడా నేటికీ ఆ రోజులను గుర్తుచేసుకుంటున్నారు. తమ వంతుగా తెలంగాణ ఉద్యమానికి సహకరించినందుకు గర్వంగా భావిస్తున్నారు.చరిత్రను గుర్తుచేసుకోవాల్సిన బాధ్యత తెలంగాణ చరిత్ర అంటే కేవలం రాజకీయ నాయకుల పోరాటాల చరిత్ర మాత్రమే కాదు. సామాన్య ప్రజలు, మహిళలు, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, కార్మికులు చేసిన పోరాటాలు కూడా తెలంగాణ చరిత్రలో అంతర్భాగమే.2007 ఆగస్టు 11న హుజూర్‌నగర్ నుంచి హైదరాబాద్ వరకు సాగిన 500 మంది ఆడబిడ్డల పాదయాత్ర అలాంటి మరచిపోలేని ప్రజా ఉద్యమ ఘట్టం.19 సంవత్సరాలు పూర్తయిన ఈ సందర్భంగా ఆ పాదయాత్రలో పాల్గొన్న ప్రతి ఆడబిడ్డకు,వారికి అండగా నిలిచిన ప్రతి యువకుడికీ, రక్షణ నుంచి ఆహారం వరకు బాధ్యతలు నిర్వర్తించిన ప్రతి కార్యకర్తకు అభినందనలు.ఆ అడుగులు కేవలం హైదరాబాద్ వైపు వేసిన అడుగులు కాదు.తెలంగాణ ఆత్మగౌరవం వైపు వేసిన అడుగులు.

# ఏదులాపురం 28వ వార్డులో సీపీఐకి షాక్

- కాంగ్రెస్‌లో చేరిన అక్కినేపల్లి దేవయ్యాచారి
- మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిక, మరికొంతమంది కాంగ్రెస్‌లోకి



**ఖమ్మం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో సీపీఐకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన అక్కినేపల్లి దేవయ్యాచారి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.28వ వార్డు సీపీఐ కౌన్సిలర్ విజయానికి దేవయ్యాచారి కీలకంగా పనిచేశారు. అలాంటి వ్యక్తి సీపీఐకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడం సీపీఐకి గట్టి ఎదురుదెబ్బగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సందర్భంగా దేవయ్యాచారి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. మంత్రి నాయకత్వంలోనే ప్రాంతంతో పాటు తన 28వ వార్డు మరింత అభివృద్ధి చెందుతుందనే నమ్మకంతో సీపీఐకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు 28వ వార్డులో సక్రమంగా అమలు కావాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని దేవయ్యాచారి పేర్కొన్నారు.

# పద్మశాలి సేవా సంఘం మానవత్వం



**గజ్వేల్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో గత ఏడాది ఆగస్టు 19న మరణించిన సిరిగాద యాదగిరి కుటుంబానికి గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ పద్మశాలి సేవా సంఘం అండగా నిలిచింది. యాదగిరికి ఇద్దరు ఆడపిల్లలు ఉండటంతో, నాడే ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇస్తూ సంఘం నాయకులు మాట ఇచ్చారు. ఆ మాటను నిలబెట్టుకుంటూ ఈరోజు సిద్దిపేట జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గాడిపల్లి అనూప్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆ కుటుంబానికి ప్రత్యేక సాయం అందించారు. యాదగిరి నివాసానికి వెళ్లిన అనూప్, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో తన పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గాడిపల్లి అనూప్ మాట్లాడుతూ ఇప్పుడు మాత్రమే కాదు భవిష్యత్తులో కూడా ఆ ఇద్దరు ఆడపిల్లలకు ఒక అన్నలాగా ఎల్లప్పుడూ తోడు ఉంటానని భావోద్వేగంగా మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు బొల్లిబొత్తుల దేవదాస్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు స్వర్గం రాజేశం, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్, మార్కండేయ దేవాలయం అధ్యక్షులు గడ్డమిది ఆంజనేయులు, పద్మశాలి కుల పెద్దఆడెపు బాల్ చంద్రం, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు దేవులపల్లి రాజారామ్, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లంరాజు, సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని హనుమాన్ దాస్, చేనేత సంఘం ఉపాధ్యక్షులు వాలందాస్ సత్యనారాయణ, యువజన సంఘం ఉపాధ్యక్షులు షేర్ల నర్సింలు, యువజన సంఘం సహాయ కార్యదర్శి రాచకొండ మహేష్, కార్యవర్గ సభ్యులు సబ్బని చంద్రమౌళి, స్వర్గం చంద్రం, మంగళ పల్లి సత్యం, షేర్ల భాస్కర్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బంగారు మైసమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ సర్కి ల్ బౌరంపేట్ డివిజన్ బౌరంపేటలోని బంగారు మైసమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో మరియు ఆషాడ మాస బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నేత శంభీపూర్ కిష్ణ, ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొని బంగారు మైసమ్మ అమ్మవారికి ప్రార్థనలు సమర్పించారు.నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.అనంతరం ఆలయ ఆవరణలోని బౌరంపేట్ ఆటో యూనియన్ వారు జరుపుకున్న బోనాల పండుగ దావత్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మిద్దెల యాదిరెడ్డి, సుభాష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు హరికృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మొండిగౌరెల్లి గ్రామంలో అక్రమ భూ దళారుల ఆగడాలు

**- భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గొడకండ్ల ప్రవీణ్**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామంలో ఉన్న భూముల పైన గోడకండ్ల ప్రవీణ్ మాట్లాడుతూ, రోజురోజుకు బయటకు వస్తున్నా దళారుల అక్రమ బాగోతలుఅధికారుల, రాజకీయ నాయకుల, ప్రజాప్రతినిధుల అండ దండలతో కొంతమంది భూమి లేకున్నా నకిలీ పాసుబుక్ లు సృష్టించుకొని ఫొటోస్ లు దిగిన వారు ఉన్నారు.భూ సేకరణకు సంబందించిన సర్వే వివరాలు బహిర్గతం చేయకుండా, అధికారులను అవార్డు పాస్ చేసేటట్లు అధికారులపై ఒత్తిడి చేస్తున్న మొండిగౌరెల్లి రాజకీయ నాయకులు.నూతన మార్కెట్ విలువ ప్రకారం పరిహారం అధికారులను అడగడం ఏదో మేము కూడా పరిహారం కోసం పోరాటం చేశాము అని చెప్పుకోవడం కోసమే తప్ప నిజంగా రైతులకు మేలు చేయడం కోసం కాదు ఏదేమైనా సర్వే మొదలైనప్పటినుంచి మొండిగౌరెల్లి గ్రామ రాజకీయ నాయకులు ఒక వ్యూహాత్మకంగా,ప్రణాళికాతో రైతులను తప్పుదోవ పట్టిస్తూ తన నటనతో ఏదో రైతుల మీద ప్రేమ ఉన్నట్లు రైతులకు న్యాయం చేస్తున్నట్లు చేస్తున్నటువంటి రాజకీయ నాయకులకు జోహార్లు.సర్వే నెంబర్లు 19,68 లో కబ్జా భూముల పరిహారం పేరుతో కొంతమంది నాయకులు గుట్టలు,బండలుతో కోట్ల రూపాయలు కొల్లాగొడుతున్న నాయకులు.ఏదేమైనా అధికారులు మొండిగౌరెల్లి రాజకీయ నాయకులు కలిసి రైతులను మభ్యపెట్టి గ్రామ రైతులను నట్టేట ముంచుతున్న నాయకులు.రాజకీయ నాయకుల అధికారుల స్వలాభం కోసం మొండిగౌరెల్లి రైతులను నాశనం చేస్తున్న రాజకీయ నాయకులు.

# ఘనంగా గాడిపల్లి అనూప్ జన్మదిన వేడుకలు



**గజ్వేల్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** సిద్దిపేట జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు గాడిపల్లి అనూప్ జన్మదిన వేడుకలు గజ్వేల్ మండలంలో ఘనంగా జరిగాయి. అనూప్ జన్మదినాన్ని పురస్కరించుకొని గజ్వేల్ మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లిబత్తుల నాగరాజు ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనూప్ చేత కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లిబత్తుల నాగరాజు మాట్లాడుతూ గాడిపల్లి అనూప్ నిత్యం ప్రజా సేవలో ముందుంటాడని కొనియాడారు. రాబోయే రోజుల్లో సమాజానికి ఆయన తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ, మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండలానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్లు చెప్యాల వెంకట్ రెడ్డి, మురళి, రమేష్, బాలాజీ, నరేష్, ఎల్లంరాజుతో పాటు అసోసియేషన్ సభ్యులు, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొని అనూప్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

నేటి శుభోదయ
బుధవారం | హైదరాబాద్
12 - 08 - 2026
www.netisubhodaya.com


## సఫ్దార్ నగర్ ఈ -బ్లాక్‌లో రోడ్డు పనుల పరిశీలన




**కూకట్‌పల్లి, ఆగస్టు 11, నేటి శుభోదయ :** కూకటపల్లి నియోజకవర్గం పరిధిలోని పాత 116 అల్లాపూర్ డివిజన్‌లో సఫ్దార్ నగర్ ఈ–బ్లాక్‌లో జరుగుతున్న రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏ ఈ రంజిత్, వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ మేనేజర్ జక్కీతో కలిసి పనుల పురోగతిని ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా సబీహా గౌసుద్దీన్ మాట్లాడుతూ.. రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి, వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను సూచించారు. పనుల కారణంగా స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు.అదేవిధంగా సఫ్దార్ నగర్ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన వాటర్ లైన్‌ను ఏర్పాటు చేయాలని వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ మేనేజర్ జక్కీని కోరారు. ప్రజలకు నిరంతర తాగునీటి సౌకర్యం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హమీద్, వేణు, అక్బర్, షాన్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్‌లో ఘనంగా మైసమ్మ బోనాలు..

### భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ



**షాబాద్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా షాబాద్ గ్రామంలో మైసమ్మ బో నాల వేడుకలు అత్యం త ఘనంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ లు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలతో పాటు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకల్లో ఉత్సాహంగా సందడి చేశారు.అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. వేడుకలు భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా కొనసాగాయి.

## 8 వ డివిజన్ లో క్లీన్ గ్రీన్





**ఖమ్మం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** ఖమ్మం అర్బన్, గోపాలపురం ఎల్బీనగర్ 8వ డివిజన్లో ఎన్ఎస్పి వాక్కువే నందు తుమ్మల యుగంధర్ సహకారంతో చెత్తాచెదారాన్ని తొలిగించారు. దోమలతో, ఆ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వెంటనే స్పందించిన యుగంధర్ సహకారంతో చేపట్టారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడా శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు యాంద్రతి మురళీకృష్ణ,కార్యదర్శి తేజవత్ మురళి, మహేష్ గౌడ్, డివిజన్ కోఆర్డినేటర్ అందోసు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భూ రీ-సర్వేతో ప్రతి భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డులు

### - జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

- **రైతుల సమక్షంలో పారదర్శకంగా హద్దుల నిర్ధారణ అక్కడికక్కడే విస్తీర్ణం వివరాలు**
- **రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు భద్రత**
- **సత్తుపల్లి నియోజకవర్గం బేతుపల్లి, నారాయణపురం, గంగారం గ్రామాలలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీ–సర్వే ద్వారా రైతుల భూములపై ఉన్న వివాదాలు, విస్తీర్ణ వ్యత్యాసాలు, రికార్డులలోని లోపాలను ఎవరికి అన్యాయం జరగకుండా పారదర్శకంగా భూసమస్యలు పరిష్కారం కావలనేది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గం లో మంగళవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గంగారం గ్రామంలో పంట పొలాలలో గట్టు వెంబటి నడుచుకుంటూ వెళ్లి రైతుల సమక్షంలో నిర్వహిస్తున్న రీ సర్వే ను పరిశీలించారు. బేతుపల్లి, అనంతరం నారాయణపురం గ్రామాల్లో జరుగుతున్న భూ రీసర్వే ప్రక్రియ పరిశీలించి రైతులతో కలెక్టర్ నేరుగా ముచ్చటించి సర్వే పై వారి అభిప్రాయాలను తెలుసుకొని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని గంగారం, బేతుపల్లి నారాయణపురం, రామగోవిందపురం, యం.వి. పాలెం, రామనగర్, పాకాలగూడెం గ్రామాలలో సూమరు 12 వేల ఎకరాలకు భూ సర్వే కొనసాగుతుందని, 10టీమ్ లలో ఇప్పటి వరకు 4 వేల ఎకరాల రైతుల భూములను రీ సర్వే పూర్తి చేశామని కలెక్టర్ వివరించారు.ప్రతి మనిషికి అధార్ లాగా అధునిక యాంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం తో చేసున్న భూ సర్వే ద్వారా ప్రతి రైతు భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డు ఉంటుందని తెలిపారు. గ్రామంలోని రైతులకు గతంలో కొంత మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం, అన్లైన్ ప్రక్రియలో పేర్లు నమోదు కాకపోవడం, రికార్డుల్లో ఉన్న విస్తీర్ణానికి భూమిపై ఉన్న విస్తీర్ణానికి తేడాలు ఉండడం వంటి అనేక సమస్యలు రైతులు ఎదుర్కుంటున్న వారికి, అలాగే ఉన్న భూ విస్తీర్ణము కొంతమందికి తక్కువగా నమోదు కాగా, మరికొందరికీ ఎక్కువగా నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయని, రీ–సర్వే ద్వారా అలాంటి అన్ని లోపాలను రీ సర్వే ద్వారా సరిచేస్తామని అన్నారు.గ్రామంలోనీ ప్రతి రైతుకు 48 గంటల ముందుగానే నోటీసులు జారీ చేసి, రైతుల సమక్షంలోనే వారి పొలాలను కొలుస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులు స్వయంగా తమ భూమి హద్దులను చూపిస్తారని, పక్కనే ఉన్న రైతులను కూడా పిలిచి పంచనామా నిర్వహించి హద్దులను నిర్ధారిస్తామని వివరించారు. భూ సర్వే కు నోటీసు ఇచ్చిన రైతులు వారి కుటుంబంలో భూ హక్కదారులు, పట్టా పాస్ బుక్ లో భూమి ఉన్న వారు అందరూ తప్పకుండా స్వయంగా సర్వేకు వచ్చి పూర్తి వివరాలు తెలియజేసి, సహకరించాలని కలెక్టర్ కోరారు. సర్వే పూర్తయ్యాక ఎంత విస్తీర్ణం నమోదైందో రైతులకు అక్కడికక్కడే తెలియజేస్తామని చెప్పారు. రైతులకు సందేహం ఉన్న మరొక్కసారి, రైతులు విశ్వసించే వరకు పారదర్శకంగా భూ రీ సర్వే చేసి వారితో స్వయంగా ఉన్న భూమి విస్తీర్ణముకు సంతకం కూడా తీసుకుంటామని అన్నారు.భూ రీ సర్వే మొత్తం ప్రక్రియ పూర్తిగా క్షేత్ర స్థాయిలో భూ హక్కుదారిని సమక్షంలో జరుగుతుందని, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు అపోహలకు గురికాకుండా అధికారులు అందించే సమాచారాన్ని నమ్మకంతో భూ రీ–సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి, వివరాలను గ్రామ పంచాయతీ, తహసీల్దారు కార్యాలయాలలో నోటీస్ బోర్డులో ఉంచుతామని, ఏలాంటి అభ్యంతరాలు ఉన్న గడువు ఇస్తామని, అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించిన తర్వాత వివరాలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. రీ–సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు శాశ్వత భద్రత కలుగుతుందని కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట సత్తుపల్లి తహసీల్దారు సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ లు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

## న్యూ విజన్ జూనియర్ కాలేజీ వద్ద నిత్యం ట్రాఫిక్ అంతరాయం







**ఖమ్మం, ఆగస్టు 11 నేటి శుభోదయ :** ఖమ్మం బైపాస్ రోడ్డులోని న్యూ విజన్ జూనియర్ కాలేజీ క్యాంపస్ వద్ద ప్రతిరోజూ సాయంత్రం వేళల్లో భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజు ఉదయం 7:00 గంటల నుండి 8:00 గంటలు ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది వాహనాలతో బైపాస్ రోడ్డుపై రద్దీ ఏర్పడి, హైవేపై రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని చెబుతున్నారు.కళాశాలలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నప్పటికీ, వారి వాహనాలను నిలిపేందుకు సరైన పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు రహదారి పక్కనే, కొన్నిసార్లు ప్రధాన రహదారిపైనే నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ స్తంభిస్తోందని పేర్కొంటున్నారు. అత్యంత రద్దీగా ఉండే బైపాస్ రోడ్డులో ఈ పరిస్థితి ప్రమాదాలకు కూడా దారితీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల భద్రతతో పాటు రహదారి భద్రతను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన యాజమాన్యం, పార్కింగ్ సమస్యపై తగిన చర్యలు తీసుకోకుండా వ్యవహరిస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయడంపైనే దృష్టి పెట్టి, క్యాంపస్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు, ముఖ్యంగా పార్కింగ్ వంటి అంశాలను పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై ప్రశ్నించిన స్థానికులతో కాలేజీ యాజమాన్యం సరైన రీతిలో స్పందించకుండా కాలయాపన చేస్తోందని వారు అంటున్నారు. ప్రతిరోజూ ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

**డీఐఈఓ తక్షణమే స్పందించాలి**

ఈ సమస్యపై ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు తక్షణమే స్పందించి న్యూ విజన్ జూనియర్ కాలేజీ పరిసరాలను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. కళాశాలకు సరైన పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయడం, రహదారిపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవడం, విద్యార్థుల రాకపోకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం వంటి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.పార్కింగ్‌కు అనువైన స్థలం లేకుండా, నిత్యం ట్రాఫిక్ సమస్యకు కారణమవుతున్నట్లయితే ప్రజలకు, విద్యార్థులకు ఇబ్బంది కలగని ప్రత్యామ్నాయ ప్రదేశానికి క్యాంపస్‌ను మార్చే అంశాన్ని కూడా అధికారులు పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు."విద్యాసంస్థ నిర్వహణతో పాటు ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కూడా ముఖ్యమే. అధికారులు ఇప్పటికైనా స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలి" అని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జలసిరి అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు - కలెక్టర్ భవేష్ మిశ్రా



**నిజామాబాద్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** భూగర్భ జలాలను పెంపొందించేందుకు,వర్షపు నీటిని నిలువ చేసేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భవేష్ మిశ్రా హెచ్చరించారు.ఎల్ నినో వల్ల వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్న ప్రస్తుత తరుణంలో జలసిరి కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విస్తృత స్థాయిలో ఇంకుడు గుంతలు,ఫాంపాండ్స్ తదితర నిర్మాణాలు జరిపించాలని సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం జలసిరి,హౌసింగ్,వన మహోత్సవం,డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి మున్సిపల్ కమిషనర్లు,అన్ని మండలాల ఎంపీడీఓలు,ఎంపీఓలు,ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.లక్ష్యానికి అనుగుణంగా ఫాంపాండ్స్, ఇంకుడు గుంతల నిర్మాణాలు జరగని మండలాల ఎంపీడీఓలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.వారం రోజుల్లో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా చొరవ చూపాలని,క్షేత్రస్థాయిలో రైతులను,ప్రజలను కలిసి అవగాహన కల్పించాలన్నారు.ఈ విషయంలో అలసత్వం వహించే వారిని సరెండర్ చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు.కేవలం జీతాల కోసం పని చేయకూడదని,ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టును వృధా కాకుండా కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యతను గుర్తెరిగి అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు.నైరుతీ రుతుపవనాలు మొట్టమొదటగా ప్రవేశించే కేరళ రాష్ట్రంలోని వయనాడ్ జిల్లాలో మునుపెన్నడూ లేనివిధంగా సాధారణంతో పోలిస్తే 44 శాతం లోటు వర్షపాతం నెలకొని ఉందని అన్నారు.పరిస్థితి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని నీటి సంరక్షణకు ఉపయుక్తంగా నిలిచే ఫాంపాండ్స్,సోక్ పిట్స్ వంటి వాటిని విరివిగా నిర్మించేలా చూడాలన్నారు.భూగర్భ జలాలు తగ్గిపోయి నీరు అందించక వృధాగా ఉన్న బోరు బావుల వద్ద వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు.తమిళనాడులోని తిరువల్లూరు జిల్లాలో వీటి నిర్మాణాల వల్ల 5 నుండి 10 అడుగుల మేరకు భూగర్భ జలాల వృద్ధి చెందాయని,ఇక్కడ కూడా అలాంటి నిర్మాణాలు చేపట్టేందుకు చొరవ చూపాలన్నారు.కాగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖలు నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటి,వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.నాటిన మొక్కలను ఈ నెల 29న ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.మొక్కలు నాటకుండా తప్పుడు నివేదికలు సమర్పించిన వారి నుండి నిధుల రికవరీ చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతిని సమీక్షిస్తూ,సెప్టెంబర్ 15లోపు పూర్తి స్థాయిలో లక్ష్యాన్ని సాధించాలని గడువు విధించారు.జాబ్ కార్డులు కలిగి ఉన్న ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు వీబీజీరాంజీ కింద వ్యక్తిగత మరుగుదొడ్లను మంజూరు చేయాలని సూచించారు.ప్రభుత్వం నుండి కేటాయించబడే నిధులు పూర్తిస్థాయిలో వినియోగం అయ్యేలా చొరవ చూపాలన్నారు.గుడిసెలలో నివసిస్తున్న కుటుంబాలకు యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసేందుకు లబ్దిదారుల జాబితా రూపొందించాలని,రెండు పడక గదుల ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించేందుకు వీలుగా లబ్దిదారుల జాబితాను తక్షణమే తహసిల్దార్లకు సమర్పించాలని ఎంపీడీఓలను ఆదేశించారు.అన్ని గ్రామ పంచాయతీల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఫాంపాండ్స్,సోక్ పిట్ల నిర్మాణాలు చేపట్టేలా,ప్రత్యామ్నాయ పంటలు,ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా రైతులను,ప్రజలను అవగాహన కల్పించాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు,ట్రైనీ కలెక్టర్ సురేష్,డీ.ఆర్.ఓ గీత,నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్,డీ.ఆర్.డీ.ఓ సాయన్న,డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు,అన్ని మండలాల ఎంపీడీఓలు,ఎంపీఓలు,పంచాయతీరాజ్ ఈ.ఈలు,ఏ.ఈలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి క్యాతరమేని భాస్కర్ కుటుంబానికి అండగా ఉంటాం : బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి



**మిడ్జిల్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** భారతీయ జనతా పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి క్యాతరమేని భాస్కర్ అకాల మరణం పట్ల బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఇటీవల మరణించిన భాస్కర్ ఆత్మ శాంతించాలని భగవంతుని ప్రార్థిస్తూ దోనూరు గ్రామంలోని వారి నివాసానికి బిజెపి నాయకులు వెళ్లారు.అనంతరం, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడి మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి క్యాతరమేని భాస్కర్ చేసిన సేవలు ఎనలేనివని, వారి మరణం పార్టీకి మరియు స్థానిక నాయకత్వానికి తీరని లోటని పేర్కొన్నారు. భాస్కర్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, భారతీయ జనతా పార్టీతో పాటు గౌరవ ఎంపీ అరుణమ్మ గారు వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాజేశ్వర్ , బిజెపి రాష్ట్ర యువమోర్చా నాయకులు పల్లె తిరుపతి, బిజెపి మండల అధ్యక్షులు నరేష్ నాయక్ ,మాజీ బిజెపి అధ్యక్షులు కావలి నరేందర్, బూతు అధ్యక్షులు మల్లేష్, నాయకులు మల్లేష్ నవీన్ అరుణ్ శివ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రూపకల్పనకు ఖచ్చితమైన సమాచారం అందించాలి

**- అధికారులకు కలెక్టర్ భవేష్ మిశ్రా దిశానిర్దేశం**





**నిజామాబాద్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ (డీ.సీ.హెచ్.బీ) రూపకల్పన కోసం ఖచ్చితత్వంతో కూడిన నాణ్యమైన సమాచారం అందించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో, ఆయా రంగాల ప్రముఖులతో జనగణన–2027కు సంబంధించి జిల్లా స్థాయిలో రూపొందించే హ్యాండ్‌బుక్ కు అందించాల్సిన సమాచారం విషయమై చర్చించి సూచనలు చేశారు. విద్యా, వైద్య సదుపాయాలు, తాగు నీరు, పారిశుధ్యం, రవాణా, సమాచార వ్యవ స్థ, బ్యాంకింగ్, రుణ సదుపాయాలు, విద్యుత్, ఇంధన వనరులు, భూమి, సాగునీటి వినియోగం, వ్యవసాయం, చేతివృత్తులు, కళలు, సాహిత్యం, ప్రముఖవ్యక్తులు,గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, దేవాలయాలు, చారిత్రక ప్రదేశాలు, అటవీ ప్రాంతాలు, ఆహారపు అలవాట్లు, సంస్కృతి, సంప్రదాయాలు, పరిశ్రమలు, పురావస్తు సంపద తదితర అంశాలకు సంబంధించిన జిల్లా సమాచారాన్ని ఖచ్చితత్వంతో అందించేలా చూడాలన్నారు.జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రాబోయే పది సంవత్సరాల పాటు సమాచార సేకరణ,ప్రణాళికల రూపకల్పనకు ఎంతో ఉపయుక్తమైన గ్రంథంగా నిలుస్తుందని,దీనిని దృష్టిలో పెట్టుకుని సమాచార సేకరణలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వారం రోజులలో సంబంధిత శాఖలు సమాచారాన్ని సేకరించి అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు,నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,ఇంచార్జి సీ.పీ.ఓ కిషన్,సంబంధిత శాఖల అధికారులు,వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మండలంలోని సంక్షేమ సంస్థలు, బాల రక్ష భవన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ఆగస్టు 11, నేటి శుభోదయ :** సంక్షేమ శాఖ లో వసతి పొందుతున్న చిన్నారులు, వృద్ధులకు మెరుగైన సౌకర్యాలు, భద్రత, అవసరమైన సంరక్షణ అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం సుల్తానాబాద్ మండలంలోని క్యాడర్ దివ్యాంగుల పాఠశాల, వృద్ధాశ్రమం, బాల సదనం పాఠశాల, మండల విద్యా వనరుల కేంద్రాన్ని, అలాగే పెద్దపల్లిలోని రంగంపల్లి బాల రక్షక భవన్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా సంస్థల్లోని వసతి సౌకర్యాలు, సిబ్బంది విధుల నిర్వహణ, చిన్నారులు, వృద్ధులకు అందుతున్న సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా వంటశాలలు, డార్మిటరీలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వంటశాలల్లో పరిశుభ్రత, ఆహార నాణ్యత, పరిసరాల నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గదుల్లో పరిశుభ్రత, తగిన సౌకర్యాలు, చిన్నారులు మరియు వృద్ధుల భద్రతకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించి, అవసరమైన చోట తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.సిబ్బంది విధుల నిర్వహణపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రతి ఉద్యోగి నిర్ణీత సమయానికి విధులకు హాజరై, తమకు కేటాయించిన బాధ్యతలను పూర్తి స్థాయి బాధ్యతతో, సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా సంస్థల నిర్వహణపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.చిన్నారులు, వృద్ధుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వారి ఆరోగ్యం, భద్రత, ఆహారం, వసతి తదితర అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, వారి అవసరాలను గుర్తించి తక్షణమే పరిష్కరించే విధంగా అధికారులు, సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు.బాల రక్షక భవన్‌లో చిన్నారుల సంరక్షణ, రక్షణకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. అక్కడ పనిచేస్తున్న ప్రతి సిబ్బంది తమకు కేటాయించిన జాబ్ చార్ట్ ప్రకారం విధులను తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. సిబ్బంది బాధ్యతలను స్పష్టంగా నిర్వర్తించేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.అనంతరం పోక్సో కేసులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలలపై లైంగిక వేధింపులు, హింస వంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు బాధిత చిన్నారులకు సకాలంలో రక్షణ, అవసరమైన సహాయం, కౌన్సెలింగ్ తదితర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల రక్షక వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేసేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.భరోసా కేంద్రాలను కూడా పరిశీలించి బాలల రక్షణ, సంరక్షణకు సంబంధించిన కేసులను సున్నితంగా పరిగణించి, బాధితులకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలల సంరక్షణకు సంబంధించిన ప్రభుత్వ సేవలు, రక్షణ వ్యవస్థలపై గ్రామస్థాయి నుంచి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. బాలలపై జరిగే హింస, వేధింపులు, నిర్లక్ష్యం వంటి ఘటనలను గుర్తించి సంబంధిత వ్యవస్థల దృష్టికి తీసుకువచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, తద్వారా అవసరమైన ప్రతి కేసు అధికారుల దృష్టికి వచ్చి బాధిత చిన్నారులకు సకాలంలో రక్షణ, సహాయం అందించేందుకు అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీల్లో సంబంధిత శాఖల అధికారులు, సంస్థల నిర్వాహకులు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

## కేశంపేటలో ఘనంగా కొనసాగుతున్న చాతుర్మాస్య యజ్ఞం

**18వ అధ్యాయం పూర్తి.. భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు**



**కేశంపేట, ఆగస్టు 11, నేటి శుభోదయ :** కేశంపేట గ్రామంలో ఆషాఢ శుద్ధ ఏకాదశి నుంచి కార్తీక శుద్ధ ద్వాదశి వరకు నాలుగు నెలల పాటు నిర్వహిస్తున్న చాతుర్మాస్య యజ్ఞం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ క్రమంలో మంగళవారం నాటికి యజ్ఞంలోని 18వ అధ్యాయం విజయవంతంగా పూర్తయింది. కిషన్ ప్రభు గీత ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, యజ్ఞ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు.కార్యక్రమంలో సమితి రాష్ట్ర అధ్యక్షులు అయ్యప్పరెడ్డి స్వామి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గురుబోధ రంగదాసు స్వామి, కాకునూరు గ్రామ భక్తుడు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. నాలుగు నెలల పాటు దీక్షలో పాల్గొంటున్న టీ. ప్రభాకర్ రెడ్డి స్వామీ, అనసూయమ్మ, కె. నరసింహస్వామి తదితరులు యజ్ఞ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా టీ. బాలరెడ్డి, పల్లుడెం బాబు, రమణమ్మ మాత, అనిత అమ్మ మాత, రాఘవేంద్ర స్వామి, శేఖర్ స్వామి, టీ. వెంకటరెడ్డి స్వామి, విశ్వనాథ స్వామి, గ్రామ సర్పంచ్ శ్రీశైలం, బైకని శేఖర్, వార్డు సభ్యులు, పాలాది శ్రీను పాల్గొన్నారు. యజ్ఞం ఎలాంటి విఘ్నాలు లేకుండా కొనసాగాలని, గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక చైతన్యం, శాంతి, సౌభాగ్యం కలగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. భక్తులు ‘జై శ్రీరామ్.. జై కిషన్ ప్రభు మహారాజ్’ అంటూ నినాదాలు చేశారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ధన్పాల్ పరామర్శ



**నిజామాబాద్, నేటి శుభోదయ, ఆగస్టు 11 :** ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ వద్ద ఇటీవల మృతి చెందిన అజీమ్ కుటుంబ సభ్యులను అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పరామర్శించారు.ఆటో నగర్ లోని వారి ఇంటికి వెళ్ళి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కుటుంబానికి ఆసరాగా నిలిచిన నవయువకుడు మృతి చెందడం బాధాకరమన్నారు.ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ వద్ద ఇరిగేషన్ శాఖ తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం,లోతట్టు ప్రాంతాలకు అనుమతించకపోవడం చేయాలన్నారు.ఈ అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.అలాగే బాధిత కుటుంబాలకు తన వంతు సహకారం ఉంటుంది అన్నారు.ఎమ్మెల్యే వెంట బీజేపీ మైనార్టీ మోర్చా నాయకులు కైసర్,కార్పొరేటర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ నగర నూతన అధ్యక్ష కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక



**ఖమ్మం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నగర నూతన మహాసభ ముస్తఫా నగర్ సెంటర్ లో జరిగింది. ఈ మహాసభలో నూతన అధ్యక్షుడిగా చింతకుంట్ల దుర్గనాథ్, కార్యదర్శిగా చిర్ర కృష్ణ ప్రసాద్ నూతనంగా ఎన్నిక అయ్యారు. వీరితో పాటు 21 మందితో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ మాట్లాడుతూ నిరంతరం యువత ఎదుర్కుంటున్న సమస్యల మీద ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని అధికారులను సమస్యలపై నిలదీయాలని విజ్ఞప్తి చేశారు.ఈ మహాసభలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చింతల రమేష్, మామిడాల శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 10, 11వ వార్డుల్లో పారిశుద్ధ్య పనుల పరిశీలన

### - మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్



**మంథని, ఆగస్టు 11, నేటి శుభోదయ :** మంథని మున్సిపాలిటీ పరిధిలోని 10, 11వ వార్డుల్లో మురికి కాలువలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ , వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, ఎల్లెంకి వంశీధర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువల్లో చెత్త, మురుగు పేరుకుపోకుండా పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రపరిచే పనులు చేపట్టడంతో పాటు బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రజల సహకారంతోనే స్వచ్ఛ మంథని సాధ్యమవుతుందని అన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మురికి కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు జంబోజు సమ్మయ్య, స్థానిక ప్రజలతో పాటు మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వందే భారత్ అవార్డుకు జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ ఎంపిక

- సంచలనాత్మక కథనాలకు కేరాఫ్
- నాడు డాక్టరేట్,నంది అవార్డు, నేడు వందే భారత్ అవార్డు
- వెల్లువెత్తుతున్న అభినందనలు
- ప్రస్తుతం పీపుల్స్ డైరీ ఖమ్మం ప్రతినిధిగా విధులు



**ఖమ్మం, ఆగస్టు 11, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ వందే భారత్ జాతీయ అవార్డుకి ఎంపికయ్యారు. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 13 సంవత్సరాలుగా వివిధ ఛానెల్స్, పత్రికల్లో, వివిధ హెదాల్లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారు. అనేక అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వాల ద్వారా వాటిని పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈ విధంగా సమాజానికి సేవచేస్తూ సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేస్తున్నందుకు అతని సేవలను గుర్తించి ఈ నెల ఆగస్టు 15వ తేదీన శనివారం రోజున హైదరాబాద్ రవీంద్ర భారతి లోని పైడి జయరాజు ప్రివ్యూ థియేటర్ 2వ అంతస్థు లో జరిగే వందే భారత్ అవార్డు పురస్కారం కార్యక్రమంలో ప్రముఖ సినీ గీత రచయిత జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ, ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు చేతుల మీదుగా ప్రధానం చేస్తున్నారు. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ "పీపుల్స్ డైరీ" దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక సంచలనాత్మక కథనాలను అందించారు. ఎక్కడ అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నా ఎలాంటి శక్తుల ఒత్తిళ్లకు లొంగకుండా నిర్భయంగా వార్తలు అందించడంలో దిట్ట. జర్నలిజం వృత్తినే శ్వాసగా నైతిక విలువలను పాటిస్తూ పేదల పక్షాన నిలువడం, అన్యాయాన్ని ఎదురించడం లక్షణం. అక్రమార్కుల బెదిరింపులకు వెరువకుండా, అక్రమ కేసులకు సైతం భయపడకుండా ఎంచుకున్న దారిలో దూసుకెళ్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎందరో జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. వందే భారత్ జాతీయ అవార్డు రావడం పట్ల స్థానిక సీనియర్ జర్నలిస్టులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలుపుతూ సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు.

## కాంగ్రెస్ నాయకులు బండారి నరేష్ తండ్రి మృతి

### - పరామర్శించిన అరికెలా నర్సారెడ్డి



**నిజామాబాద్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** కాంగ్రెస్ నాయకులు బండారి నరేష్ తండ్రి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి పరామర్శించారు., కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు బకారం రవి. గ్రామం సర్పంచ్ వరలక్ష్మి సంతోష్ వారి వెంట నర్సయ్య రవి శ్రీనివాస్ మండల నాయకులు మాగిడి సదానందం మాగిడి రాములు శ్రీమంతుల దేవేందర్ గంగారెడ్డి నూనె రవి ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని, ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలని కోరారు.

## పంట పొలాల మోటార్ల వైర్లు చోరీ

### - వరుస ఘటనలతో రైతుల్లో ఆందోళన




**ఏన్కూర్, ఆగస్టు 11, నేటి శుభోదయ :** ఏన్కూర్ మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామ సమీపంలోని ఏటి పరివాహక ప్రాంతంలో పంట పొలాలకు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన మోటార్ల వద్ద విద్యుత్ వైర్ల చోరీలు వరుసగా జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు మోటార్లకు సంబంధించిన విద్యుత్ వైర్లను కట్ చేసి తీసుకెళ్తున్నట్లు వారు తెలిపారు.ఈ తరహా ఘటన ఒక్కసారి మాత్రమే జరగలేదని, గతంలోనూ రెండు, మూడు సార్లు మోటార్ల వద్ద వైర్లు చోరీకి గురైనట్లు రైతులు చెబుతున్నారు. దీంతో సాగునీటి మోటార్లను నడిపించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మోటార్ల వద్దకు వెళ్లి వైర్లను కట్ చేసి తీసుకెళ్లే ఘటనలపై రైతుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చోరీకి గురైన వైర్లను విక్రయిస్తున్నారా? ఈ ఘటనలకు స్థానికుల ప్రమేయం ఉందా? లేక బయట ప్రాంతాల నుంచి వచ్చేవారి పనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ జరగాల్సి ఉంది.వరుసగా జరుగుతున్న వైర్ల చోరీలతో రైతుల్లో ఆందోళన నెలకొంది. సంబంధిత అధికారులు, పోలీసులు ఘటనలపై సమగ్ర విచారణ చేపట్టి చోరీలకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం తెలియాల్సి ఉంది.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620